Reg. No. 1118. 31 కా॥ 10 వివిధపత్రికలు అణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO — Editor : S. SAMBHU PRASAD

Vol. 29. Andhra Patrika Madras, Wednesday, 17-3-43 No. 305

దక్షిణ యూక్రెనులో శత్రు సంరంభము

స్మాలెన్స్కుకు 60 మైళ్ల దూరంలో రష్యను సేన

మాస్కో, మార్చి 16:—

ఖార్కోవు పట్టుకొన్నతర్వాత జర్మనులు దక్షిణయూక్రెనులో డాన్టెట్సునది ప్రదేశమున ఇజియమునకును వారాషిలావ్ గ్రాడునకు మధ్య విజృంభించుచున్నారు. ఇజియము, ఖార్కోవునకు 75 మైళ్ల దక్షిణము. ఇంకను 80 మైళ్ల ఆగ్నేయమున వారాషిలావ్గ్రాను కలదు. ఇంతవరకు ఇచ్చట శత్రువు జప్తిన తిరుగుదాడుల నన్నిటిని రష్యనులు తిరుగగొట్టిరి. శత్రువుకు విశేషనష్టము కలిగెను.

ఖార్కోవు పతనము గొప్ప నష్టము

కాని ఎంత చెప్పినను, ఖార్కోవు వైదొలగినుండి జారిపోవుట రష్యనులకు బలమైన దెబ్బ. దక్షిణరష్యాలో రాష్ట్రావువరకు గల వారి స్థావరములకు ఇందువల్ల అపాయము హెచ్చినది.

రాష్ట్రావువరాక్రమణకు జర్మనుయత్నం

రాష్ట్రావును తిరిగి ఆక్రమించుటకుగాను ఆప్రదేశములో జర్మనులు పెద్దయుద్ధము మొదలుపెట్టిరి. వారి ఫిరంగులతో భూమి ప్రతిధ్వనించుచున్నది. శత్రువు ఉపయోగించు ఒక రైలుమార్గమును మందుగుండ్లు నిలువలను సోవియటుసేన ధ్వంసముచేసెను. ఇంకను ఉత్తరమున 32 జర్మను టాంకులు నాశనమైనవి.

ఖార్కోవునుండి వెడలిపోయిన రష్యను సేన, మార్గములో అడ్డుపడు శత్రుసేనతో మాటిమాటికి తీవ్రయుద్ధము సాగింపవలసి వచ్చుచున్నది.

స్మాలెన్స్కుకు 60 మైళ్ల లోపల్యనులు

మాస్కోరంగమునుండి నాలుగు సోవియటుసేనలు హిట్లరు కేంద్రస్థానమని అందరు అనుకొనుచున్న స్మాలెన్స్కు నగరమును సమీపించుచున్నవి.

వీటిలో బియలీనుండి దక్షిణముగా త్రోసికొనివచ్చిన సేన స్మాలెన్స్కుకు ఇప్పుడు 56 మైళ్లదూరము మాత్రమే. నిన్న బాటుకీ నాను స్వాధీనపరచుకొనుటవల్ల ఇంత సమీపమునకు రాగలిగెను. ఎక్కడికి రష్యనులు రాజాలరని నమ్మి జర్మనులు ప్రాలుమారియుండిరో ఆ బురదనేల మధ్య ఈబాటు రినా ఉన్నది.

రెండవ సోవియటుసేన ఖోంజిఖరావస్కీనుండి 8 మైళ్లు ముందుకువచ్చి, నిట్టింగా బ్రాంచి రైలు మార్గము మీదుగా వ్యాస్మా - స్మాలెన్స్కు రైలుమార్గమును దుర్గోవోవద్ద కలసికొన జూచుచున్నది.

వ్యాస్మాకు పడమరగా ఉత్తర దక్షిణములుగా పోవుచున్న పెద్ద రైలుమార్గము మీదుగా మరొక సోవియటు సేన దుర్గోవైపుగా బయలుదేరెను. ఈ సేనకును 2 వ సేనకును మధ్యగల దూరము 30 మైళ్ళ కన్న తక్కువే.

4 వ సేన వ్యాస్మా-బ్రియాన్స్కు రైలు మార్గమును ఒకచోట ఛేదించి నైరృతిగా పురోగమనము సాగించుచున్నది.

జర్మనులు తాము ఖాళీచేయు పల్లెలకు పట్టణములకు నిప్పంటించుచుండుటచేత ఆ మంటల కాంతితో స్మాలెన్స్కు రంగంలో

బ్రిటిషు అష్టమ సైన్య సంసిద్ధత

టునిషియాలో త్వరలో గొప్పయుద్ధం

లండను, మార్చి 16:—

దక్షిణ ట్యూనీసియాలో మారెత్ కోటల పంక్తికి తూర్పున 8 వ బ్రిటిషు సైన్యము టాంకులను సాయుధ మోటారు శకటములను ఫిరంగులను తెచ్చి కోటలముట్టడి ప్రారంభించుటకు సర్వసిద్ధముగా నున్నది. ఇవ్వాళ ఇచ్చట బ్రిటిషువారు జప్తిన విమానదాడుల తీవ్రతను బట్టిచూడగా రామెలుగారిని ఓడించుటకు వారెట్టి కొలదులకైనను పోగలరని విదితమైనది. ఇటీవల శత్రువు దెబ్బతినినప్పటినుండి దూరమునుండి ఫిరంగులు ప్రేల్చుట తప్పితే ఇతర మేమియు చేయలేదు.

బర్లిను, మార్చి 16:—

మాంట్గొమరిగారి 8 వ బ్రిటిషు సైన్యమును గురించి జర్మను సైనికాధికారవర్గ ప్రతినిధి యిట్లుచెప్పెను:—

"మాంట్గొమరీగారు తమ సేనలను క్రొత్తరీతిగా అమర్చి యుద్ధ సన్నద్ధ మొనరించిరి. తమఫిరంగు లెంతమారము గుండ్లు ప్రేల్చగలవో పరిశీలించుటకుగాను బ్రిటిషువారు ఆదివారం గుండ్లు ప్రేల్చిచూచిరి." త్వరలో పెద్దయుద్ధము మొదలుకానున్నను ఇంకను ఇంతవరకు గస్తీదళముల చర్యతప్ప ఇచ్చట వేరేమియు గోచరము కాలేదు.

ఉత్తరట్యూనీసియాలో సెజ్జెనేరు ప్రదేశములో శత్రుప్రతిఘటనము నెదుర్కొనకుండ బ్రిటిషుసేన కొలదిగా ముందుకు సాగెను.

ఈజిప్టు పశ్చిమ ఆఫ్రికాలలో గాయపడిన మిత్రమండలి సైనికులు 8 వ 7 వ సైన్యములకు చెందినవారు 2 వేలమంది బ్రిటనులో చికిత్సపొంది క్షేమముగానున్నారు.

అలామీన్ యుద్ధ వివరములు

లక్షకుపైగా శత్రుసేన పాల్గొనెను

లండను, మార్చి 16:—

"కొలదిమాసములక్రిందట ఈజిప్టులో ఎల్ అలామీన్ వద్ద జరిగిన యుద్ధమున 90 లక్షల జర్మనుల సైనికులు 45 వేలమంది ఇటాలియను సైనికులు పాల్గొనిరి. జర్మను సైనికనష్టము 30 వేలు. ఈ 30 వేల మందిలో 7200 మంది ఖైదీలుగా పట్టుబడిరి.

ఇటాలియనులందరును గాయపడుటో ఖైదీలుగా చిక్కుటో, మరణించుటో సంభవించెను" అని యుద్ధశాఖా కార్యదర్శి గ్రిగ్గు గారు కామన్సుసభలో ఒక ప్రశ్నకు చేదు ప్రత్యుత్తరమొసగిరి. బ్రిటిషు సైనికనష్టము 13600. ఎంతబ్రిటిషుసేన ఎల్ అలామీన్ యుద్ధములోపాల్గొనెనో గ్రిగ్గుగారువివరించలేదు.

ఆకాశము రాత్రిపూట వెలిగిపోవుచుండెను.

వ్యాస్మాను పడమరగాను నైరృతిదిక్కుననుకూడ రష్యనులే పైచేయియగుచున్నట్లు రాయిటరు ప్రత్యేక విలేఖరి వృత్తాంతములో కలదు.

లెనిన్గ్రాడు రంగం

లెనిన్గ్రాడు రంగంలో ఇల్మెన్ సరస్సుకు దక్షిణమున పట్టుదలతో సోవియటుసేన ఒక శత్రురక్షణస్థానమును వశపరచుకొనెను. ఒక చోట 200 మంది జర్మను సైనికాధికారులను సైనికులను తుదముట్టించెను.

భారతీయ విద్యాధికులు సేనలో చేరవలెను

ఇండియా ఇప్పుడు శత్రువుల నోడించగలదు

భారత సర్వసేనాని ఉపన్యాసం

ఢిల్లీ, మార్చి 16:—

భారత ప్రధానసేనాని ఫీల్డు మార్షలు వావెలుగారు నేడు సాయంకాలము ఢిల్లీలో యుద్ధ ప్రదర్శనమును తెరిచిరి. ఈ సభకు రాజప్రతినిధి కార్యసంఘ సభ్యులును 12 మంది సైనికాధిపతులును (జనరలు) మరిపెక్కుమంది యును వచ్చిరి ఈ సభలో వావెలుగారి రిటులు తెలిపిరి.

"మలయా బర్మా దేశములు జపానువారి స్వాధీనమైన పిమ్మట జపానువారి పదాతి, నౌకా, విమానదళములు పెద్ద యెత్తున యిండియామీదికి యుద్ధమునకు వచ్చునట్టి ప్రమాదము యిండియాకు చాలా అధికమైనది. ఈ ప్రమాదమునుండి యిండియాను తప్పించవలసిన ముఖ్యతమమైన బాధ్యత మామీదపడినది. ఇది అనుల్లంఘనీయమైన దనుటచే మా విధిని మేము నెరవేర్చ గలిగితిమి. ఇందు నిమిత్తము బ్రహ్మాండమైన యేర్పాటులను ఏకాగ్రతతో మేము పూర్తి చేయవలసివచ్చినది. విమానశాలలను కట్టించుట, రాకపోకలసౌకర్యములను నేర్పరుచుట, సముద్రతీరమునన్నున్న ప్రదేశముల రక్షణ, శత్రువిమానములు నిర్మూలనము, నష్టపడిన సైన్యముల స్థానములను పూర్తి చేయుటకు కొత్తసైన్యములను సిద్ధపరుచుట, ఇందుకు చాలమందికి ట్రెయినింగునిచ్చుట, మొదలగు పనుల నన్నిటిని మేము నెరవేర్చితిమి. ఇప్పుడుగూడా యీ పనులన్నియును దేశమునందంతటను నిరంతరాయముగా జరుగుచునే యున్నవి.

ఇండియా శత్రువుల నోడించగలదు

ఈ యేర్పాటు లన్నియును యిప్పుడు పూర్తియైనవి గనుక నిటుపైని యే దేశము వారు యిండియా మీదికి యుద్ధమునకు వచ్చినను వారితో పోరాడి వారిని వోడించుటకు తగినస్థితిలో యిండియా యిప్పుడున్నది. కాని యిండియాకు యిటుపైనెట్టి ప్రమాదమును కలుగదని మేము నిర్ధారణగా చెప్పగలస్థితి యింకను మాకుకలుగలేదు. అమెరికా చీనాదేశముల వారుకూడా యీ తూర్పుయుద్ధరంగములో మాతోకలసి శత్రువులతో పోరాడుచునే యున్నారు. శత్రువులు పరమక్రూరులు. నిష్కారణముగా యితర దేశములమీదికి యుద్ధమునకు వచ్చుచుందురు. విశ్వాసఘాతకులు. ఇండియా చీనా అమెరికా దేశముల రక్షణకు భంగము కలిగించుటకు వీరింకను ప్రయత్నించుచునేయున్నారు. ఈ మూడు దేశములలోను శాంతియుతమైన అభివృద్ధి నిరంతరాయముగా కలుగుటకు వీరు నిరోధకులుగాకూడా నున్నారు. వీరిని మేము పూర్తిగావోడించి తరిమివేయగలగు వరకును యిండియాకు వుపద్రవము తొలగదు

విద్యాధికులైన యువకుల అవశ్యకత

ఈ పనిని మేమిపుడు చేయవలసియున్నది. ఇందుకు కావలసిన ఉపకరణముల నూదిరులన్నియును యిపుడీప్రదర్శనశాలలో నమర్చబడెను. ఈ రీతిగా సంపూర్ణవిజయము కలుగుటకు భారతయువజనులు ముఖ్యముగా విద్యాధికులు మిక్కిలిహెచ్చుమంది మాకింకను కావలసియున్నారు. ఇది తేలికనైన పనికాదు. కాని భావికాలమున మన నాగరకతయొక్క అభివృద్ధికిది ముఖ్యావసరము.

ట్రెయినింగు ముఖ్యతమము

అన్ని దళములలోను సైనికులసంఖ్యయును ఆఫీసరుల సంఖ్యయును కూడా వెనుకటికంటె చాలా అధికమగుచున్నవి. వీరికి కావలసిన దుస్తులు పరికరములు శిబిరములు మొదలగు వాటిని మిక్కిలి అధికముగాను అతిశీఘ్రముగాను సిద్ధపరుచుచున్నాము. వీరికి ట్రెయినింగును యిచ్చుచున్నాము. బాగుగా ట్రెయినింగును బడసినవారు తప్ప యితరులు యిప్పటియుద్ధములో నెంతమాత్రమును పనికిరారు. ఇండియాలో సైన్యముల సంఖ్య త్వరలోనే చాలా అధికముకాకుండుటకు ట్రెయినింగు ముఖ్య కారణముగా నున్నది.

ఇప్పటి యుద్ధములు

ఈ కాలమునందలి యుద్ధములలో గల చాల మిశ్రమములైన యేర్పాటులను చిక్కులను యీ ప్రదర్శనములనుచూచుటవలన మీరు చాలవరకు తెలుసుకొన

(3 వ పేజి చూడుడు)

కాగితము దుబారా

భారత శాసనసభలో కార్మికసభ్యుని ప్రత్యుత్తరము

పరిపాలన ప్రజాయత్తంచేయుమని శాంతసింగ్ గారి వాదము

న్యూఢిల్లీ, మార్చి 16:—

ఫైనాన్సుబిల్లు మొదటి రీడింగుపై భారత ఎసెంబ్లీలో నేడు మరల చర్చ ప్రారంభమైనప్పుడు ఉపన్యాసకులు 'నిగ్రహము' చూపవలెనని అధ్యక్షుడు కోరెను.

ముస్లిమ్‌లీగు అధ్యక్షుడగు మహమ్మదాలీ జిన్నాగారు ఈ సమావేశములో మొదటిసారి సభకువచ్చెను. ఉదయము చర్చ సగపడినప్పుడు ఆయన సభలోనికి ప్రవేశింపగా ముస్లిమ్‌లీగు పార్టీవారు కరతాళధ్వనులు గావించిరి.

కాగితము ఖర్చు తగ్గింపు

ప్రభుత్వమువారు కాగితము దుబారాచేయుచుండిరను ఆరోపణలకు ప్రత్యుత్తర మొసంగుచు కార్మికశాఖ సభ్యుడు డా॥ అంబేడ్కారుగారు రిట్లు చెప్పిరి:—

దేశములో కాగితము కొరత యేర్పడియున్నమాట నిజమే. కాని అతి కష్టస్థితి యేర్పడలేదు. ఇంగ్లండులో 1940 సం॥ నందు 11 వేల ప్రచురణలు వెలువడియుండగా భారత దేశములో 15 వేల వెలువడెను. రాష్ట్రీయ గజెట్టులలోని విషయములను ఇండియా గజెట్టులో పునర్నిర్మించుటవల్ల కాగితము చాలదు బాబాయ గుచున్నదని సర్ ఫ్రెడిక్ జేమ్సుగారనిరి. కాని న్యాయశాస్త్రరీత్యా యేదైన విషయము బుజువుకావలసినచో గజెట్టే ప్రమాణము కనుక యిట్టి పునర్ముద్రణము అవసరమగుచున్నది. ఐనను ప్రభుత్వమువారు కాగితపు ఖర్చు సాధ్యమైనంతవరకు తగ్గించిరి. ఇదివరకు $1\frac{1}{2}$ పేజీలు ఆక్రమించుచుండిన విషయములను యిప్పుడు $\frac{1}{2}$ కాలములో నిముడ్చుచున్నారు. రాష్ట్రీయ గజెట్టులలోని కొన్ని విషయములను మరల ఇండియా గజెట్టులో పునర్ముద్రించు టవసరమా యని కనుగొనుచున్నారు. 140 ఫారములను ఇండియా ప్రభుత్వమువారు రద్దుచేసిరి. ఇంకా కొన్నింటిని తొలగించుటకు ఆలోచనచేసిరి. 'ఇండియన్ ఇన్‌ఫర్మేషనులోని పుటలను సగము వరకు తగ్గించిరి. ఏదైన ప్రచురణ చేయవలసినప్పుడది ముఖ్యముగా జరుగవలసినదా కాదా యని పరిశీలించుటకు, ప్రింటింగ్, స్టేషనరీ కంట్రోలరుకు అధికారమొసంగబడెను. కాగితపుఖర్చు తగ్గించుటకు ప్రభుత్వమువారు గట్టి ప్రయత్నములు చేయుచున్నారనుట కివి నిదర్శనములు. బ్రిటనులో నేర్పరుపబడిన కమిటీవంటి కమిటీ నేర్పరుప ప్రభుత్వమువారు ప్రస్తుతము సిద్ధముగా లేరుకాని ఆ కమిటీ చేయుపనులను నిర్వహించుచు ఒక ఉద్యోగిని నియమింప ప్రభుత్వమువారు సంకల్పించుచున్నారు. అతనికి కావలసిన ఖర్చునై ప్రభుత్వమువారు అనుమతి పొందియున్నారు.

అధినివేశ కార్మికసభ

అధినివేశముల కార్మికసభకు భారత కార్మికుల ప్రతినిధి ఆహ్వానింపబడలేదని జమ్నాదాసు మెహతాగారనిరి. కాని సభాసమావేశకర్తలు నాశాఖతో ఆలోచింపకపోవుటచే యిందువిషయమై మే మేమియు చేయజాలము.

తూర్పుఆఫ్రికాలో భారతీయుల కష్టములు

గయాజుద్దీన్ గారు తూర్పు ఆఫ్రికా ముఖ్యముగా కెన్యా ఉన్నత ప్రదేశములలో భారతీయులు పడుచున్న యిబ్బందుల విషయమై ప్రస్తావించి, ఈ విషయములను బ్రిటిషు ప్రభుత్వమువారికి తెలిపి, కెన్యా ఉన్నత ప్రదేశములలోనికి భారతీయులకు ప్రవేశము కలుగునట్లు చేయవలెనని కోరెను. బట్టల దిగుమతి కంట్రోలు చేయుటకు తూర్పు ఆఫ్రికా ప్రభుత్వమువా రేర్పరుపనున్న సంస్థ తూర్పు ఆఫ్రికాయందలి భారతీయుల చిల్లర వ్యాపారములకు నష్టం కలుగజేయునని ఆయన చెప్పెను.

యుద్ధానంతర మేర్పడు నిరుద్యోగ సమస్యల విషయమై గయాజుద్దీన్ గారు ప్రస్తావించి, ఇప్పుడు ధైర్యసాహసములతో దేశమును రక్షించువారు నిరుద్యోగులు కాకుండా నర్యమై కొనవలె నని కోరెను.

ఉద్యోగములలో మహమ్మదీయుల ప్రాతినిధ్యము

ఇండియా ప్రభుత్వోద్యోగములలో మహమ్మదీయుల ప్రాతినిధ్యము విషయమై

(3 వ పేజి చూడుడు)

దక్షిణాఫ్రికా భారతీయ ఆస్తి విచారణ

అవమానకరమని నెటాల్ భారతసంఘ నిరసనం

డర్బాను, మార్చి 16:—

భారతీయుల ఆక్రమణ విచారణ సంఘం న్యా॥ బ్రూముగారి నాయకత్వమున నేడు దర్బానులో విచారణ ప్రారంభించినది. భారతీయులును, వారి వాటా లధికంగా నున్న కంపెనీలును డర్బాను మునిసిపలు యావరణయందు 1940 సెప్టెంబరు 30 వ తేదీనుండి ఎంతవరకు స్థలం కొన్నారో విచారించుటకు ఈ సంఘం నియమింపబడెను. 1927 జనవరి 1 వ తేదీనరికి యూరోపియనులధికంగా నుండిన ప్రాంతాలలో యిపుడు భారతీయు లెంత అధికంగా స్థిరాస్తులు చేసుకొనిరో విచారించుటే ఈ కమిషను వారి ఉద్దేశం. 1940 లో బ్రూముకమిషను యిటువంటి విచారణ జరిపింది.

ఈవిచారణోద్దేశములు చాల సంకుచితమైనవనియు భారతీయ సంఘం యొక్క హక్కులను తృణీకరించు చున్నవనియు తెల్పుచు నేటాల్ ఇండియను అసోసియేషనువారు యీసంఘమును బహిష్కరించిరి. నేటాలు యిండియను కాంగ్రెసుకూడ నిరసనం తెలిపింది కాని బహిష్కరించలేదు.

"డర్బాను మునిసిపలు ఆవరణలో మాత్రం యూరోపియనులధికంగా నున్న ప్రాంతంలోని భారతీయులు జాగాలకొనుట గూర్చి మాత్రమే వీరు విచారించుచున్నారు. ఎందుకు భారతీయులు కొనవలసివచ్చిందో ఆకారణం కూడ తెలుసుకొనుటకు యీ సంఘంవారికి అధికారం లేదు. అందుచే భారతీయులకు అన్యాయం జరుగుటే గాక సమర్థించుకొనే అవకాశం లేదు. భారతీయ సంఘాన్నంతా బోనులో పెట్టి విచారణ చేస్తూ జబాబు చెప్పుటకు గూడ వారికి అవకాశమిచ్చుట లేదు" అని పి. ఆర్. పాతరుగారు భారతీయసంఘం తరపున చెప్పిరి.

కాంగ్రెసు నిరసనం

"భారతీయులు దక్షిణాఫ్రికాకు ఆహ్వానింపబడి ప్రోత్సహించబడినపుడు ఏర్పడిన పవిత్రమయిన ఒడంబడికలలో వారు దర్బానులో ఆస్తులు చేసుకొనే హక్కు ఒసంగబడెను. స్థానిక ప్రభుత్వమునందు భారతీయులకు ప్రాతినిధ్యం లేనందున, వోటుచేయు అవకాశం లేనందున యీ జాతిద్వేషపు చర్యలు జరుగుచున్నవి." అని నేటాలు ఇండియను కాంగ్రెసు దాఖలుచేసిన ప్రణాళిక యందు తెలుపబడెను.

భారతీయులు ఆస్తులు చేసుకొనుట యూరోపియనులకు ప్రమాదకరంకాదు. 1942 లో యూరోపియను 81,420 మందికి 36,418,480 పౌనుల విలువగల ఆస్తులుండెను. భారతీయులు 25,459 మందికి 4,136,980 విలువగల స్థలముండెను. కనుక నెటులుంటికి భారతీయద్వేషి అయినా జనసంఖ్యను బట్టి ఏమాత్రం చాలని ఆస్తులుండుట తమకు ప్రమాదకరమనుకోలేదు. మరికిగూడెముల చట్టం ప్రకారం భారతీయులను తరిమివేయుట మరింత చిక్కులను తెచ్చిపెట్టెను." అని కాంగ్రెసు ప్రణాళిక యందు గలదు.

1927 నుండి 1935 వరకు సగటున సాలీనా 11000 నుండి 55000 పౌనుల ఆస్తులు భారతీయులు కొనుచున్నారనియు 1932 లోని ఆస్తులకన్న 30 రెట్లు అధికం నిరుడు భారతీయుల కుండెననియు డర్బాను సిటీకౌన్సిలు దాఖలుచేసిన ప్రణాళికలో తెలుపబడెను.

రైల్వే పనివారికి హెచ్చు అలవెన్సులు

ఇ. ఐ. రైల్వే పనివారల అసంతృప్తి

లక్నో, మార్చి 15:—

రైల్వేపనివారికి యుద్ధ అలవెన్సును రూ 14 వరకు హెచ్చిస్తూ ప్రభుత్వంప్రకటించిన ఉత్తరువును లక్నోలో ఇ. ఐ. రైల్వే పనివారు సగము మనస్సుతో అంగీకరిస్తూ అఖిల భారతరైల్వే యూనియను కోరిన రూ 30 ముత్తమునకు తక్కువ మొత్తాలు తమను తృప్తిపరుచవని తీర్మానించిరి.

న్యూఢిల్లీ, మార్చి 16:—

అఖిలభారత రైల్వే పనివారి సంఘాధ్యక్షుడు శ్రీ జమ్నాదాస్ మెహతాగారు రైల్వే పనివారికి ప్రభుత్వ మొసగిన హెచ్చు అలవెన్సును ఆలోచించుటకై యూనియనుల సభ మార్చి 26, 27 తేదీలందు ఢిల్లీలో సమావేశ పరుచునట్లు చెలుపుచున్నారు.

అన్నవస్త్ర సమస్య

వెంటనే పరిష్కారము చేయవలెను

ఆచార్య పి. సి. రే విజ్ఞాపన

కలకత్తా, మార్చి 15:—

ఆచార్య పి. సి. రేగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

జబ్బువల్లను, ముసలితనమువల్లను, నేను పడకపెట్టియున్న సమయమున దేశప్రజలు దుర్భర కష్టములకు గురియగుచున్నట్లు నాకు వార్తలుచేరినవి. ఆహారసమస్య విషమరూపము దాల్చినది. బియ్యము, జీవికకు అవసరమగు యితర ఆహారధాన్యముల రవాణా తగ్గింపబడినది. ధాన్యము అదనముగా నున్న జిల్లాలవారు తరుగుగానున్న జిల్లాలవారికి సహాయముచేయుట లేదు. ఆహారము, బట్టతక్కువగా నుండుటవల్లను, ధరలు విపరీతముగా పెరిగిపోవుటవల్లను దేశములో నెట్టి దుర్భరస్థితి యేర్పడినదో ప్రజలు గ్రహింపవలెను. వెంటనే ఈ స్థితిని తొలగించుటకు మన మందరము కలిసి ఆలోచింపవలెను. మనము జీవించుటే కష్టమైనది. ప్రజలను, వారి కుటుంబములను మనము రక్షింపవలసియున్నది. ప్రజలు తమ విభేదములను మరచి ఈ కష్టములను తొలగించుటకు ఏకము కావలెనని కోరుచున్నాను.

అమెరికాలో విమానదాడి హెచ్చరిక

లాస్ ఏంజిల్సు, మార్చి 17:—

నేడిచట అమెరికా విమానదాడి హెచ్చరిక జరిగింది. తరువాత కొంతసేపటికి, శత్రువు వెళ్లిపోయినట్లు గంటలు మ్రోగినవి. స్పష్టత తెలియని విమానమును గాంచి ఈ హెచ్చరిక గావింపబడెనని తెలియుచున్నది.

రూజ్వెల్టు 'వౌనం'

వాషింగుటను, మార్చి 16:—

సంగ్రామానంతర ప్రపంచంలో శాంతి రక్షణ అనుసరించుటకు, సెనెటుసభలో గావింపబడిన సూచనలనుగురించి, పత్రికా విలేఖరులు రూజ్వెల్టు అధ్యక్షుని, ప్రశ్నించారు. కాని అతడీ విషయాలను చర్చించుటకు ఇష్టపడలేదు. కాని, ఈ విషయమై సరియగు కార్యవిధానాన్ని నిర్ణయించుకొనుటకుగాను, పరస్పరం ఒకరి అభిప్రాయాల నింకొకరు తెలిసికొనుటకు గాను ప్రయత్నిస్తున్నారని మాత్రం వెల్లడించారు. ప్రస్తుతం సంగ్రామంలో విజయం సాధించడానికి తరువాత, కొన్ని లక్ష్యాలకొరకు కృషి సల్పుటానికి మిత్రరాజ్యాలు ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటి కది చాలు. అని రూజ్వెల్టు అధ్యక్షుడన్నాడు.

టర్కీకి బ్రిటిషు విమానదళాధికారి

లండను, మార్చి 16:—

మధ్యప్రాచ్యమున బ్రిటిషు విమానదళాధిపతి యగు సర్ పోల్లో డొంగ్లాస్ గారు టర్కీకి వెళ్లెను. టర్కీ ప్రభుత్వాధ్యక్షుడగు ఇనూనూగారు డొంగ్లాస్ గారికి దర్శనమొసగి సంభాషించిరి. టర్కీ యందలి బ్రిటిషు రాయబారి గూడ ఈ సంప్రదింపులయందు పాల్గొనెను.

రాత్ డాంగుకు ఈశాన్యమున యుద్ధము

తీవ్రమగు బ్రిటనువిమానదాడులు

న్యూఢిల్లీ, మార్చి 16:—

మిత్రమండలి ప్రకటన:—

"రాత్ డాంగుకు ఈశాన్యమున తవుంగ్ ధరాకు క్యావుక్టనకు మధ్యపరిస్థితులు మారలేదు. దాడులు తిరుగుదాడులు కొనసాగుచున్నవి."

బ్రిటిషువిమానములు తమసేనను అంటియుండి అన్నివిధముల తోడ్పడెను. యుద్ధస్థలములలో శత్రు ఫిరంగిస్థానములను బాంబులువేసి ధ్వంసముచేసెను. బూతిడాంగు ప్రదేశమున శత్రువిమానములు కనుపించెనుగాని ఇంకను దక్షిణమున బ్రిటిషువిమానములు విజృంభించి చాలనష్టము కలిగించినవి. 3 శత్రువిమానముల కూల్చెను.

టాంగూలో శత్రుస్థావరములు తిన్నవి.

చైనాయుద్ధం

చుంకింగు, మార్చి 16:—

హూనానుహూపే రాష్ట్రముల పరిహద్దులలో చుట్టుముట్టబడిన జపానుసేన అంత్యావస్థలోనున్నదని చైనీయుల ప్రకటనలో కలదు.

జపానువారిని తరుముకొని పోవుచున్న చైనాసేన హువాయాంగు పట్టణ పరిసరములు చేరుకొనెను.

సంగ్రామానంతరం శాంతిరక్షణ

మిత్రరాజ్య సమ్మేళనబాధ్యత

పోలిషువిదేశాంగమంత్రి విమర్శ

లండన్, మార్చి 16:—

పోలండు విదేశాంగమంత్రియగు రాజ్జాన్స్కి గారు, పోలిషు విదేశాంగవ్యవహారముల స్థాయిసంఘమునందు ఉపన్యసిస్తూ-ప్రస్తుతమున్న మిత్రరాజ్యముల కూటమినే, భావి ప్రపంచరాజ్యనిర్మాణమునకు ప్రాతిపదికగా తీసుకొనవచ్చునని స్మట్స్సేనాని గావించిన సూచనను గురించి ప్రస్తావించారు. మిత్రరాజ్యములకూటమి యందు బ్రిటను, అమెరికా, రష్యా, చైనా దేశములు నాల్గును చాల ప్రాముఖ్యమగు స్థానము నాక్రమించుట సహజమేనని రాజ్జాన్స్కి గారంగీకరించారు. కాని యిట్టి సమ్మేళనమందు ప్రజా ప్రాతినిధ్య సిద్ధాంతాల ప్రకారం, మిగతా రాజ్యములన్నియుగూడ పరిమాణ ప్రాబల్యం కలిగి వుండటం కూడా చాల అవసరం. పై 4 రాష్ట్రాలు, ప్రస్తుతం యుద్ధ నిర్వహణలో చూపుచున్న ఐక్యతను, సంగ్రామానంతర ప్రపంచ నిర్మాణ వ్యవహారములలో, 'వాల్గు రాష్ట్రముల ఒడంబడిక' గమార్చుకొని వ్యవహరించుట చాల పొరబాటు. ట్యూటానిక్ జాతులు, అన్య దేశముల నాక్రమించుటకుగాను ఏకమై ప్రతిపాదించినసిద్ధాంతమెంత అవినీతికరమైనదో, ఇదిగూడ అంత ఆక్షేపణీయమైనదే నని వీరు పల్కిరి.

రాజ్జాన్స్కి గారు ముగిస్తూ, వాషింగ్టనందు ఈడెను గారు సాగించుచున్న సంప్రదింపులవలన, మిత్రరాజ్యములన్నియు కలసి పనిచేయుటకు సరియగు సిద్ధాంతములును, కార్యవిధానమునుగూడ నిర్ణయింపబడునని ఆశించిరి.

బొంబాయి కార్పొరేషను కాలము పొడిగింపబడెను

బొంబాయి, మార్చి 17:—

బొంబాయి కార్పొరేషను కాలము మరొక సంవత్సరము 1945 ఏప్రిలు 1 వ తేదీ వరకు పొడిగిస్తూ బొంబాయి ప్రభుత్వమొక ప్రకటన గావించినది.

మీ క్షౌరం ఖర్చు తగ్గించుకొనండి!

లా-లిట్టాస్ 'బ్లేడో-షార్పు' బ్లేడుకు అద్భుతంగా పదును పెట్టును. మీ బ్లేడ్లను బాగా వాడీపరచి, ఎక్కువ క్షౌరములకు వుపయోగపడునట్లు చేయును. ప్రశస్తమైన ఈ "పోడిమి సాధనాన్ని" వెంటనే కొనండి. ఒక్కొక్కటి రు. 1/8/- అన్ని స్టోర్లలోను దొరకును లేక మాకు వ్రాసుకొనండి.

బ్లేడో-షార్పు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, కాకినాడ.

అనురాగమూర్తి

కండరముల నిండుదనంతో ఉత్సాహవంతమైన అనురాగ జీవనానికి,

ఆయుర్వేదాశ్రమము మదరాసు

జీవామృతము

MYSORE SOAP FACTORY BANGALORE

డాక్టర్ల ఖర్చు కంటె సబ్బులకగు ఖర్చు తక్కువగా నుండును

అసహ్యమైన మచ్చలు వగైరాలకు డాక్టర్లను సంప్రదించేకన్న చౌకపాటి సబ్బుతో మీ చర్మాన్ని ఆరోగ్యంగాను, నునుపుగాను, శుభ్రంగాను వుంచుకొనుటం తక్కువఖర్చుతో కూడుకున్న విషయము. మైసూరు శాండల్ సబ్బు శీఘ్రంగాను, అమోఘంగాను పనిచేస్తుంది. దాని మీగడవంటి నురుగు తగిలిన వెంటనే, నల్లని మచ్చలు మటుమాయమగును. సున్నితమైన సుగంధంగల యీ సబ్బును నేడే వాడుడు. అన్నిచోట్ల దొరకును.

మైసూరు శాండల్ సబ్బు

కావలెను

సెకెండుహాండు పోర్టబుల్, అండ్ స్టాండర్డు, టైపురైటర్లు కావలెను. బాగుగా పనిచేయు స్థితిలో నుండవలెను. టైపింపు నమూనా, కనీసపు ధర ఇతర వివరములు వ్రాసుకొనుడు.

ADDISON & CO., LTD.. MADRAS.

టెండరు

కడప జిల్లాబోర్డు, కడప

ఈ బోర్డువారి సంరక్షణలో నున్న వివిధ వైద్యసంస్థలకు ఆయుర్వేద మందులు, పచ్చి ఓషధులు, 1943-44 సం॥మునకు సరఫరా చేయుటకు 20-3-43 వ తేదీ లోపుగా యీ ఆఫీసునకు చేరులాగున సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

జిల్లాబోర్డు ఆఫీసు, కడప, 12-3-43 } (సం) రావుసాహెబ్ పి. రాఘవరెడ్డి, ప్రెసిడెంటు.

వాచ్చరిక

ఇందుమూలముగా మంగళగిరిలో శ్రీ లక్ష్మీనృసింహస్వామికి జరుగనున్న బ్రహ్మోత్సవమునకు రాదలచిన యాత్రికులకు తెలియజేయున దేమన, మంగళగిరి చుట్టుప్రక్కల కలరా, మశూచిజాడ్యము లున్నవి. కాబట్టి ఈ ఉత్సవమునకు వచ్చుట వలన గలుగగల అపాయమునుగురించి యాత్రికులకు హెచ్చరిక చేయడమైనది. ఈ రెండు జాడ్యములు సోకకుండ తమ్మును కాపాడుకొను నిమిత్తము ముందుగనే చేసికొనవలసిన దని యాత్రికులకు సలహా ఇవ్వడమైనది.

(సం.) షేక్ షరీఫ్, స్పెషల్ ఆఫీసరు, పంచాయతీబోర్డు, మంగళగిరి.

ప్రకటన

రైసుమిల్ మిషినరీ విక్రయ ప్రకటన

మాతాలూకు బెజవాడ హనుమాంతవారిపేటలోయున్న శ్రీకొండరాను రైసుమిల్ అను పేరుతో పర్కు చేయుచూయున్న రైసు మిల్లుయొక్క 60 H. P. సేమన్ల్ క్రూడాయిల్ యింజన్ 2 పెల్లర్లు 4 హల్లర్లు అందుకు సంబంధించిన పూర్తి ఆయిన యావత్తు సామానులు విక్రయించదలచినాము గాన, కావలసినవారు బెజవాడలో మాతో కలసి మాట్లాడవలెను.

బెజవాడ 11-3-43 } పిల్లు, పొట్టిస్వామి & బ్రదర్సు,

నోటీసు

భీమవరం డి॥ మునసబు కోర్టులో SC 37/43

వాదులు-తటవర్తి వెంకటరత్నం వగైరా. ప్రతివాది:-మద్దాల సత్యనారాయణమూర్తి.

ఈ నరబడు వాదులు, ప్రతివాది పైన, స్థోటబాకీకిగాను పై కోర్టులో యీనంబరు దావా చేసి ప్రతివాదికి సమ్మన చేయించగా దురుద్దేశంతో ప్రతివాది పుచ్చుకొనక తప్పించుకొనుచున్నాడు. సదరు దావా 20-3-43 తేదీకి వాయిదా వేసినారు. గనుక ఆ పేపణలు వున్నయెడల సదరు తేదీకి భీమవరం డి॥ మునసబు కోర్టువారి యెదుట మనవి చేసుకోవలెను. లేనియెడల వాదిపక్షం తీర్పుకాబడును.

వండూరి గున్నేశ్వర్రావు, వాదులు త॥ అడ్వొకేటు.

కాయిర్ బెల్టింగులు

సహకారపద్ధతులపైన పని చేయు లకు నిజమైన కొనుగోలుదార్లు కావలెను. మంచి షరతులు యివ్వబడును. ఇంగ్లీషులో వ్రాయుడు. SAROJ INDUSTRIAL COMPANY, ALLEPPEY.

కుష్టు, బొల్లి వగైరా

మేహమొక్కలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

సవామేహం, మేహ పొడలకు

పాలసుగంధితైలం

సవామేహము, మేహ పొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండించుటలో వజ్రాయుధం. 1 తు॥ డబ్బీ రు 1-8-0. వి. పి. రు 0-7-0.

పి. శివ ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఫాల్గుణ శు॥ ద్వాదశి 1943 సం॥ మార్చి 18 గురువారము

సు॥ ద్వా రా 12-15 అ॥ శ్రే రా 3-38 వర్జ్యం ప 3-17 మొ 5-3 కు.

శు॥ త్రయో॥ మార్చి 19 శుక్రవారము

సు॥ త్ర రా 1-56 మ తె 5-49 వర్జ్యం ప 4-48 మొ 6-28 కు.

ఆంధ్రపత్రిక

చిత్రభాను సం॥ ఫాల్గున శు॥ ఏకాదశి బుధవారము

సలహా!

"ప్రభుత్వం భారతీయులచేతనే నిర్వహించబడేట్టుంటే, యుద్ధ ప్రయత్నాలు ఇంతకంటే నిపుణంగా కొనసాగుతననే వాదం నాకు తెలుసు. బహుశా అట్లా జరగనే వచ్చు. కాని, ప్రజల్లో అంతఃకలహాలు చెలరేగకుండా భారత ప్రజాప్రభుత్వం సిద్ధించని పక్షంలో, వెంటనే అలాంటి ప్రభుత్వంకోసం పాకులాడటంలో ప్రయోజన మేమిటి?" అంటూ మద్రాసు ప్రభుత్వపు సలహాదారు డైన స్ట్రాతీ గారు మొన్న వై. యం. సి. యే. వార్షికోత్సవ సందర్భంలో ముచ్చటిస్తూ సెలవిచ్చారు. ప్రజాప్రభుత్వం స్థాపించేట్టుంటే దేశంలో అంతఃకలహాలు అనివార్యమేనని సిద్ధాంతీకరించటానికి స్ట్రాతీగారికి ఏ శాస్త్రం ప్రమాణమో! శాస్త్రం కాదు అనుభవం ఆధారం అనుకునేట్టుంటే, స్ట్రాతీగారి అనుభవమేమో గాని, నూరు నూటేభై యేండ్లకు పైగా భారతీయుల అనుభవమేమంటే, పరప్రభుత్వమంటూ దేశంలో వుండేంతవరకూ ప్రజల్లో ఐకమత్యం అసంభవమనీ; సమయానుకూలంగా ఒక్కొక పక్షాన్ని ఎక్కవేసే రాజ్యతంత్రజ్ఞులు భారత భవిష్యత్తును నిర్ణయించేవారై యుండేంతవరకూ ఎవరో కొందరు స్వార్థపరాయణులు భారతీయులలో వుండక తప్పదనీ. కాబట్టి, ప్రజాప్రభుత్వస్థాపనకు దేశంలో అంతఃకలహాలు అనివార్యమని స్ట్రాతీగారు చెప్పే జోస్యంతో ప్రజలెవ్వరూ ఏకీభవించలేరు. అధికారాన్ని ప్రజాయత్తం చెయ్యటానికి యిష్టంలేక ప్రభుత్వ మిదొక సాకుగా ప్రకటిస్తున్నదని ప్రజలు భావించకతప్పదు. ఒకవేళ, స్ట్రాతీగారు రూహించినట్టు—ఊహామాత్రమే సుమా—అంతఃకలహాలు అనివార్యమైనప్పటికీ, ప్రజాప్రభుత్వ సంస్థాపనవల్ల యుద్ధప్రయత్నం ఇతోధికంగా నెరవేరేట్టుంటే, మిత్రరాజ్యాల పక్షంగా యోచించినా అలాంటిది వాంఛనీయం కాదా? యుద్ధప్రయత్నాన్ని నిపుణంగానూ, నిరంతరాయంగానూ కొనసాగింపగల భారత ప్రజాప్రభుత్వం, ఒకవేళ దేశంలో జనించగల చిలిపి పోరాటాలను అణచివేయలేదా? భారత స్వాతంత్ర్యమూ, మిత్రరాజ్యాశయమూ ఈ రెండుప్రయోజనాలూ ప్రజాప్రభుత్వ సంస్థాపనద్వారా సిద్ధించేటప్పుడు, ఇలాంటి మహాప్రయోజనం కోసం స్వల్ప ప్రమాదాలను ఎదుర్కోటం సముచితం కాదా? స్వాతంత్ర్య రక్షణకోసం ఇంగ్లండు ఎన్నెన్ని ప్రయోజనాలను కోల్పోవటం లేదు? ఎన్నెన్ని ప్రమాదాలను ఎదుర్కోటం లేదు? ఎందరు శత్రులను మిత్రులుగానూ, ఎందరు మిత్రులను శత్రులుగానూ మార్చుకోటం లేదు?

రైటు ఆనరబుల్ వి. యస్. శ్రీనివాసశాస్త్రిగారి అనుభవాన్నీ, వివేకాన్నీ, రాజ్యాంగ పరిజ్ఞానాన్నీ ప్రశంసిస్తూ, భారత విద్యార్థులు శ్రీ శాస్త్రిగారి సలహాను అనుసరించడం మంచిదని ప్రభుత్వ సలహాదారులు విద్యార్థులకు సలహా యిచ్చారు. శ్రీనివాసశాస్త్రిగారిని గురించిన స్ట్రాతీగారి పొగడ్త యావత్తూ మనఃపూర్వకమే కావచ్చు. కాని, శ్రీ స్ట్రాతీగారి ప్రస్తుతికి పాత్రులైన శ్రీ శాస్త్రిగారి సలహా భారత విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందా? ప్రభుత్వంవారికి వర్తించదా? శ్రీ శాస్త్రిగారి సలహా ప్రకారం పరిపాలనావిధానం మార్చుకోటానికి ప్రభుత్వంవారు సంసిద్ధులేనా?

వార్తాపత్రికల కాగితం సరఫరా

పత్రికలకు రేషనుకార్డులు యివ్వబడును

న్యూఢిల్లీ, మార్చి 16:—

వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ యస్. ఆర్. పిళ్లగారు వార్తాపత్రికల కాగితపు ప్రముఖ దిగుమతిదార్లతోను వర్తకులతోను కలిసి పత్రికలకు కాగితము సరఫరాగూర్చియు, రేషను కార్డు పద్ధతి అమలులో పెట్టుట గూర్చియు చర్చించిరి. ముఖ్యసమస్యల విషయమై ఏకాభిప్రాయం కలిగెనని తెలుస్తున్నది. వార్తా పత్రికలకు ప్రభుత్వము రేషనుకార్డు యివ్వగలదనియు పత్రికలవారు వర్తకుల నుండి తమ కాగితము సప్లయి పొందవలసి యుండుననియు యీ సీక్రము ఉద్దేశ్యము. ఇక మీదట దిగుమతి అయ్యే కాగితము, ప్రభుత్వమువారు కొన్ని వర్తకుల ద్వారా పంచిపెట్టెదరు.

వర్తకులవద్ద యిపుడు ఎంత నిలువ యున్నదనే లెక్కలను ప్రభుత్వమువారు తెలిసికొంటున్నారు. వార్తా పత్రికలవారి వద్ద నిలువయుండే కాగితమును లెక్కలో తీసికొని అటుపైని రేషను కార్డులు యివ్వబడును.

వాణిజ్యశాఖ సహాయ కార్యదర్శి శ్రీ యస్. యస్. రాయి దిగుమతుల చీఫ్ కంట్రోలరు శ్రీ రామచంద్రాగార్లు కూడా యీ సభలో హాజరైరి.

భారత సమస్య — అంతర్జాతీయ మధ్యవర్తిత్వం

సి. ఆర్. గారి ఆశాలేశం

మదరాసు, మార్చి 16:—

బొంబాయినుండి స్వతంత్ర నాయకుల సభవారు రాజప్రతినిధికి పంపిన తంతి వార్తకు అనుకూలమైన ప్రత్యుత్తరము వచ్చునా? అని యూనైటెడ్ ప్రెసు ప్రతినిధి సి. ఆర్. రాజగోపాలాచారిగారి నడిగెను. సి. ఆర్. గారిటుల తెలిపిరి.

"అనుకూలమైన ప్రత్యుత్తరము వచ్చునను ఆశతో మేమిటులచేయలేదు. ఇదిమాకు మత సంబంధమైన ముఖ్యవిధివంటిదను గట్టి నమ్మకముతోనే మేము ప్రభుత్వమువారి యింటి తలుపును తట్టుతున్నాము. దేశమునందంతటను మాత్రమే కాక ప్రపంచమునందంతటను కూడా ప్రజలందరును అహింసానిరతులుగా నుండునట్లు చేయుటయే గాంధిమహాత్ముని జీవితముయొక్క పరమాశయము. గత ఆరు నెలలలోను యిండియా దేశము నందంతటను జరిగినచర్యలు దీని కత్యధికమైన నష్టమును కలుగజేసినవి. దీనికి విప్లవమని యిండియా దొరతనమువారు పేరుపెట్టిరి. వారు తమ అధికారమును పూర్తిగా వినియోగించి దీని నడచివేసిరి. దీని నడచివేయుటకు దొరతనము వారవలంబించిన కఠినవిధానము కూడా అహింసాసిద్ధాంతముపట్ల ప్రజలకుగల నమ్మకమును తొలగించుటలోనే తోడ్పడినది.

అంతర్జాతీయ మధ్యవర్తి సంఘమువారి వివాదను పరిష్కరించెదరన్న ఆశ లేశమాత్రముగా నింకను మిగిలియున్నది. ఇది కూడా నిరాశాసదృశముగానే యున్నది.

కాలనీలనుగురించి యిపుడు బ్రిటను దొరతనమువా రవలంబించుచున్న పద్ధతి అది వారి కుటుంబమునకు సంబంధించిన విషయమే కావచ్చునుగాని ఈ కుటుంబములో యిండియా దేశము చేరియుండలేదు. ఇండియా దేశము సర్వవిధములా అసదృశమైన స్థితిలోనే యున్నది. కాలనీలలో దేనిని కూడా యిండియాతో పోల్చుటకు వీలులేదు.

భారతదేశపు కాగితం పరిశ్రమ

"న్యూస్ ప్రింటు" తయారు చేయుటకు ప్రయత్నాలు

చేతికాగితపు ఉత్పత్తిని రాష్ట్రప్రభుత్వాలు ప్రోత్సహించాలి

(మా ప్రత్యేకవిలేఖరి)

బెజవాడ, మార్చి 13:—

కేంద్రప్రభుత్వపు పేపరు పల్పుఆఫీసరుగారైన శ్రీ సింగుగారు రాజమండ్రికాగితపు మిల్లును సందర్శించుటకు జేరాదూనునుండి వచ్చియుండిరి.

మా ప్రత్యేకవిలేఖరి వారిని సందర్శించి హిందూదేశములోని కాగితపు పరిశ్రమను గూర్చి ప్రశ్నించగా హిందూదేశములో 15 కాగితపు మిల్లులు రాత్రిం బగళ్లు పని చేయుచున్నవనియూ, యుద్ధము రాకపూర్వము 50 వేల టన్నులు మాత్రమే తయారగుచున్నదనియూ, నిరుటిసంవత్సరం 80 వేలటన్నుల కాగితము మనమిల్లులు తయారు చేసినవనియూ, ఈసంవత్సరము హిందూదేశంలో నూరువేల టన్నుల కాగితము తయారగునని అంచనా వేయబడెననియూ చెప్పిరి. పత్రికలకు కావలసిన కాగితము నంతయూ విదేశములనుండి సుమారు 50 వేల టన్నుల కాగితమును దిగుమతి చేసుకొనుచుండెడి వారమనియూ, యుద్ధతీవ్రతవల్ల సరఫరా సౌకర్యములు లేకపోవడమువల్ల పత్రికలకు చాల యిబ్బంది కలిగినది. న్యూసుప్రింటు (పత్రికలకు పనికివచ్చే కాగితము) ను మన దేశములోనే తయారుచేయుటకు ప్రభుత్వము వారి నిపుణులు రెండు ప్రాజెక్టులను తయారు చేసి సిద్ధముగా నుంచినారనియూ, అవికట్టుటకు దానికి కావలసిన మివన్నరీని తెప్పించుటకుప్రభుత్వపుసహాయ మవసరమనియూ తాతా కంపెనీవారు ఈ మిల్లులకు కావలసిన మిషినరీని వారి మిల్లులలోనే తయారు చేయవచ్చునను కొని ఈ ప్రాజెక్టులను గూర్చి ఆలోచనలుచేసి, ఆ మిల్లులకు కావలసిన మివనులను తయారుచేయుట కష్టమనితోచి వారి ప్రయత్నమును విరమించిరనియూ, ఇప్పుడు మనదేశములో పెట్టుబడి ధనమునకు, పెట్టుబడిదారులకు లోటులేదనియూ, మిల్లులకు కావలసిన సామానులు ఆమెరికా నుండి రప్పించవలసియుండుటచేత, అది ప్రభుత్వమువారి సహాయముతో అరువు, కవులు, చట్టముక్రింద తెప్పించవలయునే గాని, మామూలుగా తెప్పించుటకు వీలులేదని చెప్పిరి. అందువల్లనే ప్రభుత్వము వారు ఈ ప్రాజెక్టుల విషయమై గట్టిగా ఆలోచనలు చేయుచున్నట్లు తెలియుచున్నది. ఈ రెండు ప్రాజెక్టులు ఒకటి కాశ్మీరు దేశములోను, యింకొకటి, టిరిగ ద్వాలు సంస్థానము (ఋషికేశము) లోను నిపుణులు స్థిరపరిచిరి. ఈ ప్రాంతములందు అడవులలో న్యూసు ప్రింటుకు కావలసిన "స్ప్రూసు"; "ఫర్" యెక్కువ దొరుకును, అక్కడ వాతావరణము కూడా కాగితము తయారుచేయుటకు అనుకూలముగా నుండును. న్యూస్ ప్రింటు తయారుకు నూటికి 80 పాళ్లు మెకానికలు పల్పు, 20 పాళ్లు కెమికలు పల్పు కావాలి. అందుకనే న్యూసు ప్రింటు కరీదు అన్నిరకముల కాగితముల కంటె కారు చవుకగా వుంటుంది.

చేతికాగితపు పరిశ్రమాభివృద్ధికి కేంద్రప్రభుత్వమువారు యెందుకు సహాయము చేయరాదని అడుగగా, ఈ పరిశ్రమ విషయమై రాష్ట్రప్రభుత్వము శ్రద్ధతీసుకొనవలెననియూ, సంయుక్తరాష్ట్రములప్రభుత్వము చేతి కాగితపరిశ్రమ తయారుకు చేయూత నిచ్చి, అక్కడ విరివిగా కాగితములు తయారుచేయించుచున్నారని చెప్పిరి.

ప్రస్తుతము కాగితములుతయారుచేయు పరిశ్రమలవా రెవరైనా సలహాలకు మీకు వ్రాసిన మీరు వారికి కాగితము తయారు చేయుటయందు మీ నిపుణుల సలహాల నిచ్చెదరా యని అడుగగా, తప్పకుండా సలహాల నిచ్చెదమని చెప్పిరి.

ఛత్రసింగుగారు నేడు సాయంత్రము ఢిల్లీకి పోయిరి.

కమలా నెహ్రూ స్మారకవైద్యశాల

శ్రీ పత్సవాగారు 1000 రూపాయిల నిచ్చుట

అలహాబాదు, మార్చి 16:—

పండిత జవహర్‌లాలుగారి ధర్మపత్ని స్వర్గీయ శ్రీమతి కమలానెహ్రూగారి స్మారకచిహ్నముగా అలహాబాదులో దేర్పరుపబడిన వైద్యశాలకు నిరుడు ఆదాయముకంటె వ్యయము 10000 రూపాయిలు అధికమైనది. ఈ తరుగును పూర్తి చేయుటకు రాజప్రతినిధి కార్యసంఘ సభ్యుడు శ్రీ వి. శ్రీ పత్సవాగారు 1000 రూపాయిల నిచ్చిరి. ఇప్పటివరకు 8000 రూపాయిలు లభించినవి. మరి రెండు వేల రూపాయలు కావలెనని పాలకసంఘమువారు ప్రకటించిరి.

పంజాబు అసెంబ్లీసభ

డిటెన్యూల భోజనము అలవెన్సును హెచ్చించుట

లాహోరు, మార్చి 16:—

నేడు పంజాబు అసెంబ్లీసభ జరిగినది.

"చెరసాలలోనున్న డిటెన్యూల భోజనము నిమిత్తము యిదివరకు రోజుకు రు. 0-9-3 యును శిక్షింపబడినవారికి 6 అణాలును యియ్యబడుచున్నది. ఇటుపైని 0-12-3 యును 8 అణాలును యియ్యబడును. డాక్టరులు సిఫార్సుచేసినచో వీరు తమ స్వంత వ్యయముతో తమకు కావలసిన పదార్థములను తెప్పించుకొనవచ్చును" అని సయ్యదు అంజదు అలీగారు తెలిపిరి.

సత్యాగ్రహఖైదీలు పరుండుటకు చాపలు

"సత్యాగ్రహఖైదీల కందరికిని పరుండుటకు చాపల నియ్యవలెనని దొరతనమువారిదివరకే వుత్తరువుచేసిరి. ఏజైలులోనైనను అధికారులు ఏఖైదీకైనను చాప నియ్యలేదని యెవరైనను రుజువుచేయగలిగినయెడల విచారణను జరుపుటకు సిద్ధముగానున్నాను" అని ప్రధానమంత్రి మాలికు భిజారుహాయతుగారు తెలిపిరి.

"సెక్యూరిటీ ఖైదీలుగా నున్న సర్దారు హరిజనసింగు, మాస్టరుకాబూలుసింగార్లను విడుదలచేయుటను గురించి దొరతనమువారాలోచించిరిగాని యిపుడు వీరిని వదలగూడదనియే నిశ్చయించిరి" అని అమజదు అలీగారు తెలిపిరి.

"ప్రభుత్వోద్యోగులకు హెచ్చు ధరల అలవెన్సు మొత్తమును హెచ్చు చేయుటను గురించి దొరతనమువా రాలోచిస్తున్నారు" అని సర్ మోహనలాలుగారు తెలిపిరి.

ఇరిగేషను గ్రాంటును గురించి సభలో మరల చర్చ జరిగినది.

పంజాబు అసెంబ్లీలో యీ వారపు మధ్యాహ్నం ఇరిగేషను గ్రాంటుకోత చర్చ సమయమున రెవిన్యూమంత్రి సర్ ఛోటూరామ్‌గారు రోసగిన ప్రత్యుత్తరములో గోధుమలపై మళ్లీ కంట్రోలు విధించుట పంజాబు ప్రభుత్వం ఉద్దేశించుటలేదని చెప్పిరి. పంజాబులో కంట్రోలు పద్ధతిపెట్టి ఇతర రాష్ట్రాలకు గోధుమలు పంపుచుండుట న్యాయము కాదని వారు నుడివిరి.

కోత తీర్మానం వీగిపోయెను. 11335000 రూపాయలకు ఇరిగేషను గ్రాంటు ఆమోదింపబడెను.

నైరుతి పసిఫిక్:

ఆరూదీవి వద్ద శత్రునావల ముంపు

అమెరికను జలాంతర్గాముల ఘనకార్యములు

లండను, మార్చి 16:—

ఆస్ట్రేలియాకు సమీపమున నున్న ఆరూదీవి వద్దకు వచ్చు నౌకాదళ పరిరక్షితమైన శత్రునావల ముతా వెనుకకు మళ్లింపబడినట్లు మిత్రమండలి ప్రకటన చెలువరచెను.

వాషింగటను, మార్చి 16:—

అమెరికను జలాంతర్గాములు నైరుతి పసిఫిక్ ప్రాంతంలో ఒక డిస్ట్రాయరును మూడు సరకులనావలను ముంచెను. ఒక పెట్రోలు వాహకనావను పాడుచేసెను. వీటితో కలసి అమెరికను జలాంతర్గాముల చర్యలవల్ల మునిగిన జపానునావల సంఖ్య 138, మరి 29 బహుశః మునిగియుండును. 38 పాడయ్యెను.

ఆస్ట్రేలియాలో నౌకావిమానాశ్రయములు

అమెరికా అధికారమును కోరలేదు

కాన్బరా, మార్చి 16:—

"ఆస్ట్రేలియాలోని నౌకాశ్రయములను విమానాశ్రయములను అమెరికనులను డచ్‌వారును మేమును వాడుచున్నాము. అధికారము విషయమై ఎట్టి ప్రస్తావనయు రాలేదు. వాటిపై తమ కెట్టి అధికారమును కావలెనని అమెరికా సంయుక్తరాష్ట్రములు కోరలేదు. తాత్కాలికముగానైనను అవి తమసొంతముగా నుండవలెనని అడుగలేదు. అట్టిపరిస్థితిలో ఈవిషయమై చర్చ ఏల బయలుదేరవలెనో నాకు తెలియకున్నది."

ఈడెను-లిట్వినోవు సమావేశము

వాషింగటను, మార్చి 16:—

బ్రిటిషు విదేశాంగ మంత్రి ఆంథొని ఈడెనుగారు రేపు రష్యను రాయబారి లిట్వినోవుగారితో విందారగింతురు.

నేడు ఉదయము అమెరికా మంత్రి కార్డెలు హుల్లుగారితోను ఆర్థిక మంత్రి మార్గెంతుగారితోను వేరు వేరుగ సంప్రదించిరి. గవర్నరు ఆల్‌స్మిత్, సమ్నరువెల్సుగార్లతో కూడా సంప్రదించిరి. రాత్రి బ్రిటిషు అంబెసీలోను హుల్లుగారికి విందు చేయుదురు.

ఈ వారాంతములో న్యూయార్కు పోయి వెండలు విల్కీగారిని చూతురు.

బెంగాల్ మంత్రుల సలహా

గవర్నరు నిరాకరణము

బెంగాలు ఎసెంబ్లీలో ప్రశ్నోత్తరములు

కలకత్తా, మార్చి 16:—

గవర్నరుకు మంత్రులు లొంగి యుండిన సలహా విషయమై నేడు బెంగాలు అసెంబ్లీలో ప్రశ్నోత్తరములు జరిగెను.

సెక్యూరిటీ ఖైదీగానున్న సత్యప్రియ బెనర్జీగారి క్రింది ప్రశ్న వేసిరి:—

ప్రధాని అనామకుడుగా చేయబడెనని యు, మంత్రివర్గమువారి సలహాకు భిన్నముగా, మంత్రివర్గమువారి యెరుకలేకుండ గవర్నరు, ఉద్యోగులు పరిపాలనమును నిరంకుశముగా సాగించుచుండిరని గత అక్టోబరులో పత్రికలలో ప్రచురింపబడిన వార్తను హోం డిపార్టుమెంటువారు చూచిరా? మంత్రివర్గమువారి సలహాను పెడచెవిని పెట్టి, ఉద్యోగుల సలహాతో గవర్నరు పరిపాలనము సాగించుచుండెననిగత నవంబరులో రాజీనామా యిచ్చిన వెంటనే డా॥ శ్యామప్రసాదముఖర్జీగారు ప్రకటనచేసినమాట వాస్తవమేనా? మంత్రులసలహాను యెప్పుడు, ఎన్ని సార్లు గవర్నరు నిరాకరించెను? ఈస్థితిని పరిష్కరించుటకు మంత్రులెట్టిచర్య నైకొనదలచుచున్నారు?

ప్రధాని ప్రత్యుత్తరము

ప్రధాని ఫజ్లుల్‌హక్కుగారు ప్రత్యుత్తర మొసంగుచు, ప్రజాక్షేమమునకుగాను ప్రశ్నలో కోరబడిన సంగతులను తాను తెలుపవీలులేదనియు శ్యామప్రసాదముఖర్జీగారి ప్రకటనను తాను చూచెననియు చెప్పెను.

ఇందువిషయమై ప్రజాభిప్రాయము తెలిసికొనుట ఉచితమను విషయమును ప్రభుత్వమువారు విచారించుచున్నారా? యని యడుగగా ప్రధాని యిట్లు చెప్పెను:-

నా ప్రకటనకు వార్తాపత్రికలు తీసిన అర్థము సరియైనదని నే నంగీకరింపను. రెండవది, గవర్నరు తనకుగల ప్రత్యేకాధికారములనను సరించి మంత్రుల సలహా నిరాకరించిన సందర్భములు కొన్ని కలవు. అవి రెండు కావచ్చును, పది కావచ్చును, అరడజను కావచ్చును. కొన్ని సందర్భములని నేను చెప్పితిని. ఇట్టివి ప్రపంచమంతటజరిగెను. ప్రజాక్షేమమును విచారించి యుద్యోగస్వీకరణకాలమున నేను చేసిన ప్రమాణము ననుసరించియు, ఏయే సందర్భములలో మా సలహా నిరాకరింపబడెనో తెలుపుట ఉచితముగాని, వివేకముగాని, కాదని తలచుచున్నాను.

డా॥ ముఖర్జీగారి ప్రకటనతో మీ రేకీభవించుచున్నారా? అని ఐరోపీయ గ్రూప్ కార్యదర్శి యడుగగా ప్రశ్నకుడు ప్రధాని అభిప్రాయ మడుగుచున్నాడని చెప్పుచు అధ్యక్షుడు ప్రశ్నను నిరాకరించెను.

ముస్లిమ్ లీగు సభ్యుని ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు, ప్రకటనలో కొన్ని విషయములు డా॥ ముఖర్జీకిని గవర్నరుకు యేర్పడిన సంబంధముల విషయమై ముఖర్జీగారి అభిప్రాయమునకు సంబంధించినవనియు, అందు విషయమై తాను ప్రత్యుత్తర మొసంగ వీలు లేదనియు ప్రధాని చెప్పెను.

ప్రశ్న:—మంత్రుల సలహాను నిరాకరించిన అన్నిసందర్భములలోను, తరువాత గవర్నరు మంత్రులతో ఆలోచించినమాట, మంత్రులు గవర్నరుతో సేకీభవించనమాట నిజమేనా? అని టాముజుద్దీన్‌గారడుగగా, "నేను ప్రత్యుత్తర మొసంగజాలను" అని హక్కుగారు చెప్పిరి. (అ. ప్రె.)

టెలిఫోను కంపెనీల పనివారు

ముఖ్యసర్వీసుల వారగుదురు

న్యూఢిల్లీ, మార్చి 16:—

బొంబాయి, మదరాసు, బెంగాలు టెలిఫోను కంపెనీల పనివారికి 1943 ఏప్రిలు 1 వ తేదీనుండి ముఖ్యసర్వీసుల ఆర్డినెన్సు (1941) వర్తింపజేస్తున్నట్లు ఇండియా ప్రభుత్వ మొక ఆర్డినెన్సును యీవారం జారీచేసినది.

కరాచీ మ్యునిసిపలుసంఘము యెన్నికలు

ఒక మంగలి, ఒకడ్రయివరు, ఒకబంట్రోతు అభ్యర్థులుగానిలచుట

కరాచీ, మార్చి 17:—

కరాచీ మ్యునిసిపలు కార్పొరేషను సభ్యులలో యేడుగురిని దొరతనమువారు ఆరు నెలల క్రితము చెరసాలలలో సెక్యూరిటీ ఖయిదీలనుగా నుంచిరి. అందువలన వీరు యేడుగురును ఆరు నెలలనుండి మ్యునిసిపలు సంఘ సభలకు రాలేకపోయిరి. గనుక వీరి సభ్యతలు రద్దయినవి. ఇపుడీ సభ్యతలకు రెండున్నికలు జరుగునని అధికారులు ప్రకటించిరి. ఈ 7 స్థానములకును యిపుడు 20 మంది అభ్యర్థులుగా నిలిచిరి. వీరిలో ఒక మంగలియును ఒక మోటరుకార్ డ్రైవరును మరొక మ్యునిసిపలు బంట్రోతుగా పనిచేసిన వాడొకడును కూడా వున్నారు. (అ. ప్రె.)

చర్చిలుకుమారుని లేఖ

సర్వీసులోనుండి పత్రికలకు భిన్నాభిప్రాయం వ్రాయుట

చర్చిలు సమాధానం సంతృప్తికరంగా లేదు

లండను, మార్చి 16:—

చర్చిలు ప్రధాని జబ్బుపడి లేచి నానకనేడు పార్లమెంటులో కిరాగానే దీర్ఘహర్షధ్వనితో స్వాగత మొసంగబడెను. హోం ముఖ్యశాఖ పార్లమెంటరీ కార్యదర్శి మిస్టులెను విల్కింసనుగూడ యితేవల మిలిటరీ స్టేయివరు ప్రమాదంలో కాలు కుంటుపడినందున కర్రసహాయంతో కుంటుకువచ్చి కూర్చొనెను.

చర్చిలు కుమారుడు రాండల్ఫు చర్చిలు ఉత్తరాఫ్రికాలో యింటలిజెన్సు సర్వీసులో నుండి పత్రికల కొక లేఖ వ్రాసెను. విక్షీ ప్రభుత్వంలో నుండిన ఫ్రెంచివా రందరిని ద్రోహులుగ నెంచరాదనియు, పెటోటను గారిని ఆల్జీరియా గవర్నరుజనరలుగ నియమించుట మంచిదనియు రాండల్ఫు వ్రాసియుండెను. అట్లా వ్రాయవచ్చునా యని చర్చిలు గారిని పత్రికల సేకులు ప్రశ్నలు వేయగా, అది రాజకీయ విషయాలకు సంబంధించినదిగాని సైనికవ్యవహారములకు సంబంధించినదికాదు. కావున సర్వీసు నిబంధనలకు విరుద్ధమయినది కాదనియు, అక్కడనున్న బాధ్యతగల అమెరికను బ్రిటిషు పెద్దలందరు అభిప్రాయంతో ఏకీభవింతురనియు చర్చిలుప్రధాని తెలిపెను.

ఉత్తరాఫ్రికాలో విక్షీ ఉద్యోగులతో గల సంబంధములు జనరలు ఎసను హోవరుగారే నిర్ణయింతురని ప్రధాని యరూజు చెట్లుగారు చెప్పియుండగా, రాండల్ఫు యిట్లు వ్రాయుట తన సేనాధికారిని చర్యను విమర్శించుట కాదాయని ఆనారినుబిటెనుగారు (కార్మిక) అడిగిరి. యుద్ధకార్యాలయంవారు తప్పుగ నెంచలేదనియు, స్థానికాధికారులు ఆమోదించియే లేఖ పంపరనియు చర్చిలు చెలుప, జబాబు సంతృప్తికరంగా లేదని బిదనుగారనిరి.

ఇంగ్లాండులో నేలవిమాన నౌకాదళము లన్నింటికి ఒక సేనాధికారిని నియమించాలను సూచనను కామన్సుసభలో నేడు చర్చిలుగారు నిరాకరించిరి. వేరు వేరు సేనాధికారులతోనే మన్యప్రాచ్యమునందు మంచి సహకారం చేకూరుచున్నదని చెప్పిరి. అట్లే ఇంగ్లాండులో నుండగలదనిరి.

ఉద్యోగుల మార్పు

మదరాసు, మార్చి 17:—

ఆర్. ఆపత్తారణయ్యరుగారు చిత్తూరు-కడపజిల్లా రిజిస్ట్రారుగ నియమింపబడిరి.

పి. కుప్పస్వామిగారు పోలీసు డిప్టి సూపర్నెంటుగారు మార్చి 20 నుండి రెండు నెలలు సెలవొసంగబడిరి.

ఎస్. ఐ. ఎ. ఎ.

మదరాసు కార్పొరేషనువారు కోరిన ప్రకారం ఎస్. ఐ. ఎ. ఎ. సంఘంవారికి పీపిల్సుపార్కులో భవనము స్థలం 1943 అక్టోబరునుండి మరి పదేండ్లు అద్దెకు యిచ్చుటకు ప్రభుత్వంవారు అంగీకరించిరి.

ఫిలిప్సుగారి ఆగమనం

రూస్వెల్టు అధ్యక్షుని రాయబారియగు విలియం ఫిలిప్సుగారు హైదరాబాదునుండి విమానములో నేడుదయము ఆకస్మికముగా నిచటకువచ్చిరి. ఇది వరకు గావించుకొనిన ఏర్పాటులప్రకారము, రైలులో ఈ సాయంత్రమవచ్చునని ఇచటతలంచుచుండిరి. ఫిలిప్సుగారు అలసినట్లు కనుపించుచున్నారు. రేపును ఎల్లుండియు ఇచట కొందరు ప్రముఖులను దర్శించి శుక్రవారంరాత్రి తిరువాంద్రము ఎక్సుప్రెసులో తిరువేంద్రము వెళ్లెదరు. వీరిరువురు మదరాసునకు "ప్రైవేటు"గా వచ్చియుండుటచే ఒక అమెరికా ప్రముఖుని గృహమున బసచేసిరి. ఫిలిప్సుగారు మదరాసునం దున్నపుడు బహిరంగముగ సెట్టి కార్యక్రమములందును పాల్గొనరు.

గోదావరి కాల్వలు మూయుట

గోదావరి తూర్పు డెల్టాలో కాల్వలు ఈ యేడు ఏప్రిలు 27 వ కాక మే 1 వ తేదీనుండి మూసివేయాలని చీఫ్ ఇంజనీరుగారి సూచనను ప్రభుత్వంవా రంగీ

విలాసవటి (నిగ్రహశక్తి)

వృద్ధాప్యంవల్లగాని, గురలవాట్లవల్లగాని, యింకేకారణమువల్లగాని నిగ్రహశక్తిని గోల్పోయినవారికి వరప్రసాదము. 20 మాత్రల డబ్బీ రూ. 1—8—0.

ఆతంకనిగ్రహ ఫార్మసీ, 26, బ్రాడ్వే, మద్రాసు.

ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్స్, బెజవాడ.
ఎం. వంకటనారాయణ, గడియారంరోడ్డు, కాకినాడ.

అగ్ని, మోటారుకారు భీమాకు

•యునైటెడ్ ఇండియా
ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు,
ఎస్ప్లనేడ్,
మద్రాసు.

టెలిఫోన్ : 4241
Grams : "UNIGEN"
పోస్టుబాక్సు : 1207.

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులా!

అట్లైతే, జమ్మివారి సుప్రసిద్ధౌషధం "లివర్‌క్యూర్"ను వాడండి.

నోటీసు

మా సలహా వైద్యుడు యీదినుల పట్టణములలో సంచారముచేయును, ఆయా తేదీలలో ప్రతిరోజు ఉదయం 9 గం॥ మొదలు 12 గం॥లవరకు, మధ్యాహ్నం 4 గం॥ మొదలు 6-30 గం॥ వరకు వారితో సంప్రదింపవచ్చును.

స్థలము	తేదీ	అడ్రసు
నెల్లూరు	1943 మార్చి 20, 21	మెసర్సు సి. సుబ్బారావు & సన్సు, ట్రంకురోడ్డు.
ఒంగోలు	1943 మార్చి 22	తాతా జాలయ్యశెట్టి.
తెనాలి	1943 మార్చి 23	మెసర్సు ది మెడికల్ హాల్.
రేపల్లె	1943 మార్చి 24	మెసర్సు శ్రీనివాస మెడికల్ & ఫాన్సీస్టోర్సు.
గుంటూరు	1943 మార్చి 26, 27	రెస్టు హౌసు.
గుడివాడ	1943 మార్చి 28	వి. వి. శాస్త్రిగారు, కమిస్టు.
మచిలీపట్నం	1943 మార్చి 29, 30	మెసర్సు ఆనంద ఫార్మసీ.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు,
సబ్ ఆఫీసు — కుంభకోణము.

శ్రేష్ఠమైన వజ్రములు — ధరంబంగారు ఆభరణములు — స్వచ్ఛమైన వెండిసామానులు

వసుమర్తి కన్నయ్యశెట్టి & సన్
218 చైనా బజారు రోడ్, మద్రాసు.

వసంతకుసుమాకరం.

మధుమేహము (DIABETES), అతిమూత్రము, రాచకురుపులు, శుక్లనష్టము మొదలగు వ్యాధులకు ప్రసిద్ధికెక్కిన రాజౌషధము.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు, ఆలమూరు పోస్టు, తూర్పు గోదావరి.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించుము.

కేటలాగు ఉచితము.



కాగితము దుబారా

(1-వ పేజి తరువాయి)

సయ్యద్ నులాస్ బెహ్ నరాంగు (ముస్లిమ్‌లీగు) ప్రస్తావించుచు తామడిగిన ప్రశ్నలకు సరియైన ప్రత్యుత్తరము లొసంగబడుటలేదనియు, నిజస్థితులు తెలసికొనుట కష్టముగా నున్నదనియు చెప్పెను. ఉద్యోగములు దొరకక, ఉద్యోగములలో ప్రమోషనులు లేక నష్టపడుచున్న మహమ్మదీయులు యుద్ధములో గాయములు పడినవారుగా తలంపబడవలెనని ఆయన చెప్పెను. (నవ్వు)

దేశభాషాపత్రికల యిబ్బందులు

దేశభాషా పత్రికలు కాగితమునకై పడుచున్న అగచాట్లను నరాంగ్ గారు వివరించి, ఈ పత్రికల కోటాను హెచ్చింపవలెనని కోరిరి.

జీతములలో వివక్షణ

ఆహార సరఫరా విషయమై మంచి కట్టు దిట్టములు చేయవలెనని కోరిన మీదట, బ్రిటిషు కమిషన్లు ఆఫీసరుల జీత భత్యములకును ఇండియను కమిషన్లు ఆఫీసర్ల జీత భత్యములకును కల తారతమ్యమును గూర్చి ఆంగ్లో హైందవ ప్రతినిధి ఫ్రాంకో ఆంథోనీగారు వివరించిరి. "బ్రిటిషు ఎమర్జెన్సీ కమిషన్లు ఆఫీసర్లలో 100 కి 99 9/10 వంతులు ఆంగ్లో హైందవులే, కాని ఐరోపీయులకు హెచ్చు జీతములు లభించుట చేత తాము ఐరోపీయుల మనియే వారు చెప్పుకొనుచుండిరి. ఇది నిజమా కాదా యని అధికారులు విచారింపకపోయిరి. తాము ఆంగ్లో హైందవులని నిజము చెప్పినవారికి తక్కువ జీతములు లభించుచుండెను. ప్రభుత్వము వారు జాత్యభిమానమును, సాంఘికాభిమానము చూపుటవల్ల మోసకార్యములను ప్రోత్సహించినవారగుచున్నారు. బ్రిటిషు ఆఫీసర్ల జీతములను తగ్గింపవలెనని నేను కోరుటలేదు. ఇండియన్ కమిషను ఆఫీసర్ల జీతములను హెచ్చింపవలెనని కోరుచున్నాను. భారత సైమానికదళములో ఆంగ్లో హైందవులు ప్రవేశింప వీలులేకున్నది. ఈ కారణముచేత వారు ఇంగ్లాండువెళ్లి ఆర్. ఏ. ఎఫ్‌లో చేరి కీర్తి ప్రతిష్ఠల పొందుచుండిరి 15 నిమిషములలో 6 ఇటాలియను విమానములను పడగొట్టిన డైసన్ గారు ఆంగ్లో హైందవుడే. ప్రభుత్వమువారు జాత్యభిమానమునకు స్వస్తి చెప్పవలెను" అని ఫ్రాంకో ఆంథోనీగారనిరి.

దేశీయమిల్లు పరిశ్రమ

యుద్ధమునకుగాను ఉత్పత్తిని కంట్రోలు చేయు పెంతవసరమో దేశీయమిల్లులవారు గ్రహించి, విశేషముగా బట్టలేయారుచేయుటకు సర్వప్రయత్నములుచేసిరని సర్ వి. ఎస్. చంద్రవార్కరుగారుచెప్పిరి. "మిల్లుల వారు అక్రమకార్యాలకు గడంగుటలేదు. ధరలు పెరుగుట కొక కారణము ఎసమతులను కంట్రోలు చేయజాలక పోవుటయై యున్నది. మధ్యప్రాచ్యమునుండి కొందరు వచ్చి ఏదోవిధముగా కొద్ది కాలములోనే ఎసమతి లైసెన్సులను సంపాదించి చాలాబట్ట యెగుమతి చేయుచున్నారు. నాటుబోట్లలో వారు ఈ బట్ట ఎగుమతి చేయుచున్నట్లు తెలియుచున్నది. అని చంద్రవార్కరుగారనిరి.

హెచ్చులాభాల పన్నువల్ల 40 కోట్లు వచ్చునని ఆర్థికసభ్యుడు వేసిన అంచనా తక్కువని చెప్పుచు ఈ పన్నును వసూలు చేయుటలో ప్రభుత్వమువారు చాల ఆలస్యము చేయుచున్నారని చంద్రవార్కరుగారనిరి. రొక్కంగా పనివారికి బోనస్సు లిచ్చుపద్ధతిని చంద్రవార్కరుగారు విమర్శించిరి. రాబడిపన్ను సర్ ఛార్జిల పరిమితి 15 వేల రూపాయలుగా నుండవలెననియు, లేనిచో మధ్యతరగతులవారు చాల కష్టపడెదరనియు ఆయన చెప్పెను. నోట్ల చెలామణి విషయమై సలహా సంఘంగుటకు ఆర్థిక సలహాసంఘ మొకటి యుండవలెను. పౌనులిలువల విషయమై ప్రస్తుతం నిర్ణయము చేయరాదు. జాతీయప్రభుత్వ మేర్పడుప వీలుకానిచో అన్నిపార్టీలు కలసి ఒక ప్రభుత్వ ప్రతిపక్షవర్గముగా నేర్పడవలెను. అని చెప్పుచు చంద్రవర్కరుగారు ఉపన్యాసము ముగించిరి.

ఖాన్ బహద్దూర్ షబాన్‌గారు

'ఋణముల మూలకముగాను, పన్నుల మూలకముగాను ద్రవ్య మాకర్షించుటకు ప్రభుత్వమువారుచేసిన యేర్పాట్లు సంతృప్తికరముగానున్నవి. ఋణములు ఎక్కువ ఆకర్షణీయముగా నుండవలెను. ఇదివరలో ప్రజలు యెక్కువగా ఋణపత్రములను కొనియుండలేదు. ప్రభుత్వమువారు ఈ రెండు సంవత్సరములలో ఋణముల ద్వారా సేకరించిన ద్రవ్యముకంటె యెక్కువ ధనమును జాతీయవాయసులు కొద్ది నెలలలో సేకరింపగలుగురు. బ్రిటనునందలి పౌను నిలువలతో పునర్నిర్మాణ కార్యక్రమములు కొనసాగించుసూచన ఆర్థికముగా నష్టదాయకము. ఈసూచన దేశప్రజలకు చాలా అసమానము కలుగజేసినది. ప్రభుత్వమువారు ప్రజాభిప్రాయమును మన్నింపవలెను. యు. కె. సి. సి యెడలను, తూర్పు ఆఫ్రికాలో నుత్తర వ్యాపారమునకై యేర్పరుపబడనున్న సంస్థయెడలను భారతీయులకు చాలకోపము కలిగినది, అని ఖాన్ బహద్దూర్ షబాన్ గారు చెప్పిరి.

జాతీయ ప్రభుత్వము

పద్మజా శాంతనీసుగారు చెప్పినది:—భారతీయుల రాజకీయాశయాలను సఫలము చేయుటకు బ్రిటిషుప్రభుత్వమువారి కనేక అవకాశములు కలిగెను. కాని వారు ఆయా అవకాశముల నన్నిటిని జారవిడిచిరి. ప్రస్తుత ప్రతిష్టంభనము నివారించుటకును, భారత దేశ యుద్ధ ప్రయత్నమును హెచ్చించుటకును, కేంద్రమున వెంటనే జాతీయప్రభుత్వ మేర్పరుపవలెను. దేశమునందలి వివిధపార్టీల వారు, తరగతులవారు ఒక నాయకు నెన్నుకొనవలెనని రాజప్రతినిధి ఆహ్వానముచేసి, జాతీయప్రభుత్వ నిర్మాణమును ఆతని చేతులలో వదలవలెను. కాంగ్రెసు, ముస్లిమ్‌లీగు చేరనిచో చేరకపోనిండు. అధికారమును తక్కినవారి హస్తగతముచేయవలెను. దేశములో నిరాశాభావము నంభించియున్నది. దీనిని ప్రభుత్వమువారు వృద్ధిచేయరాదు. నిరాలస్యముగా రాజకీయ ప్రతిష్టంభనము నంతముచేయుటకు ప్రభుత్వమువారు ప్రయత్నించవలెను.

మహాత్ముని ఉద్దేశ్యములు తప్పా?

అల్లూరులకు బాధ్యతయంతయు కాంగ్రెస్ వారిదే యని తెలుపుచు ప్రభుత్వమువారు ప్రచురించిన గ్రంథమును సింగుగారు విమర్శించి, 'కాంగ్రెసు, గాంధి మహాత్ముడు దేశస్వాతంత్ర్యమును కోరుచో, భారతదేశము యుద్ధరంగముగా మారగూడదని కోరుచో, తప్పేమి కలదు?' అని యడిగెను. ఆంగ్లప్రజలయందు గూడ యిట్టి భావము లేర్పడియుండలేదా యని ఆయన యడిగెను. దేశములో చాలమంది విదేశీయ సైనికులుండుటకు సింగుగారు అసమ్మతి తెలిపి, భారతీయులను విశేషముగా సేనలో నెందుకు చేర్చుకొనుటలేదని యడిగెను. సిక్కులకు పెద్ద ప్రభుత్వోద్యోగములలో యెక్కువ ప్రాతినిధ్యముండవలెననియు దేశీయ పత్రికలకు కాగితపు కోటా హెచ్చింపవలెనని యు ఆయన చెప్పెను.

ఉద్యోగములలో మహమ్మదీయులకొరత

ఉద్యోగములలో మహమ్మదీయులు చాల తక్కువగా నున్నారనియు, ప్రమోషనులలోను, సర్వీసు పూర్తియైన తరువాత ఉద్యోగకాలము పెంచుటలోను మహమ్మదీయులకు న్యాయము జరుగుట లేదనియు నౌమెనుగారు చెప్పిరి. హిందువులకు మహమ్మదీయులకు తారతమ్యము చూపుటకు ప్రభుత్వమువారే బాధ్యులు. కాంగ్రెసువారు, హర్లు తిరుగుబాటుదార్లే యైనప్పుడు వీరికి వారికి తారతమ్య మెందుకు చూపవలెను? ఒకరు హిందువులు, మరియొకరు మహమ్మదీయు లగుటచేతనా? అని నౌమెనుగారడిగిరి. దేశభాషా పత్రికలకు కాగితపు కోటా హెచ్చింపవలెనని నౌమెన్ గారు చెప్పిరి. (అ. ప్రె.)

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మార్చి 17:—		1-0 గం
పవరను 1-కి	(టోపు ధర)	50-4-0
పవరను 1-కి	(చిల్లర ధర)	50-6-0
పెట్లా బంగారు	(తులం)	70-12-0
గోల్డు మోహరు తులము 1-కి		70-4-0
సీసు వెండి తులము 100-కి	(రాడి)	111-12-0
వెండి తులం 1-కి		1-2-3

భారతసర్వసేనాని ఉపన్యాసం

(1-వ పేజి తరువాయి)

గలుసగురు. ఆయుధములు, యంత్రములు, అనేక రకముల ఉపకరణములు, యిన్నియును యిప్పుడు ముఖ్యముగా కావలెను. వీటి నన్నిటిని సిద్ధపరుచుటలో దేశీయులందరును అత్యధికముగా సహాయము చేయవలెను. మనుష్యులకు త్రేయినింగు నిచ్చుటలో ఆఫీసరులు చాలా ఉచితజ్ఞతతో పనిచేయుట ముఖ్యతమము.

లెబొరేటరీలలో పరిశోధనలు

యుద్ధరంగములలో పోరాడెడు దళములలోని ప్రజల సంఖ్యకంటె వెనుకనుండి వీరికి కావలసినవాటి నన్నిటిని సమకూర్చుచుండెడివారి సంఖ్యయే మిక్కిలి హెచ్చుగా నుండవలెను. ఇపుడున్న పరికరములలో మార్పులను చేయుటకును కొత్తరకము పరికరములను కనిపెట్టుటకును కానుపూరులో నేను కొన్ని పరిశోధకస్థానముల (లెబొరేటరీ) నేర్పరచితిని. మరికొన్ని స్థలములలో కూడా చికిత్స, ఆహారపదార్థములు, మొదలగు అనేక ముఖ్యాంశములను గురించి పరిశోధనలు జరుగుచునే యున్నవి. యుద్ధము ముగిసిన పిమ్మట దేశములో సాంఘికాభివృద్ధికిని ఆర్థికాభివృద్ధికిని యీ పరిశోధనల ఫలితము లధికముగా తోడ్పడగలవు. యుద్ధమువలన ధన వ్యయము చాలా అధికమగుట నిజమేకాని యీ వ్యయ మంతయును వ్యర్థమే అని మీరు భావించగూడదు.

20 లక్షలమంది చేరుట

ఇండియాలో దాదాపు 20 లక్షలమంది సేనలో అన్నిదళములలోను చేరిరి. వీరందరును యెట్టి నిర్బంధమునులేకుండా మనఃపూర్వకముగా అంగీకరించియే చేరిరి. వీరిలో దాదాపు అయిదులక్షలమంది విదేశములలోని యుద్ధరంగములలో శత్రువులసేనలతో పోరాడిరి. ఈ యుద్ధములలో సుమారు లక్షమంది నష్టమైరి. వీరిలో చనిపోయినవారు రెండు మూడు వేల మంది మాత్రమే. తక్కినవారందరును మలయా హాంకాంగు మొదలైన స్థలములలో కలిగిన సంతాపకరమైన ఫలితములవలన శత్రువులచే యుద్ధఖైదీలుగా పట్టుకొనబడినట్లు రూఢిగా తెలిసినది.

భారతసేనల ప్రశంస

భారత వాకాదళమువారును భారత పదాతిదళమువారును భారత విమానదళమువారును చేసిన ఘనకార్యము లన్నియును నాకు తెలిసినంత బాగుగా మరెవరికిని తెలియజాలవు. ఈ మూడు దళములకును నేను చాలా కృతజ్ఞుడనుగా నున్నాను ఇతర స్థలములలో నేనిదివరకే వీరికి కృతజ్ఞతను కూడా తెలిపియున్నాను. మరల మరల నేను కృతజ్ఞతను తెలుపుచునే యుందును. మాకు కలిగిన విజయులన్నియును బాగుగా ట్రెయినింగును బడసిన యోధులమూలముననే కలిగినవని నేను చెప్పకతప్పదు. వీరు తమ పరాక్రమమువలన తమ సంఖ్యకంటె అనేకరెట్లు హెచ్చుగా నున్న శత్రుసేనలను కూడా జయింపగలిగిరి. ట్రెయినింగును బడసిన సైనికులు లేని హాంకాంగు, మలయా, మొదలైన రంగములలో మాత్రమే మాకు పరాజయములు కలిగినవి.

దేశమునందంతటను కూడా యీ ప్రదర్శనములు జరుగును. మిక్కిలి హెచ్చుమంది వీటిని చూడవలె నని నేను కోరుచున్నాను.

అరెస్టులు - శిక్షలు

హుబ్లీ, మార్చి 16:—

బెల్గాములో (యూనిట్ కుటుంబములోని పురుషులలో యిద్దరికి తప్పక్కినవారి కందరికిని యిదివరకే కారాగృహశిక్షలు విధించబడెను. మిగిలిన యిద్దరినికూడా నేడు బెల్గాములో పోలీసువారు అరెస్టుచేసిరి.

బెల్గాము జిల్లాలో గోకను తాలూకాలో వక కల్లుదుకాణమున కెదురో నిప్పుపెట్టిరి. అది తగులబడిపోయినది.

బెల్గాముకు చేరువనున్న కట్టూరులో గురునాథజోషీ అనే కాంగ్రెసు వర్కరును అరెస్టుచేసిరి.

బెల్గాముకు చేరువనున్న రానులో నరిగప్పనవలగుండు అనే కాంగ్రెసు వర్కరును అరెస్టుచేసిరి.

ఆసాములో పిల్లాంగులో జర్నలిస్టుగా నున్న సోమంతకుమారను పుగారికి విధించబడిన ఆరునెలల శిక్షయును పూర్తిఅయినందున నిన్నను గుప్తగారిని పిల్చారు జయిలు నుండి వదలిరి. "మీరు మీ స్వగ్రామమైన డాలియాలో నేవుండవలెను. సిలహటు డిప్యూటీ కమిషనరు అనుమతిలేకుండా మీరా గ్రామమును వదలిపోగూడదు, అనే వుత్తరవును జయిలు సింహద్వారమువద్దనే పోలీసువారు గుప్తగారి కందజేసిరి.

వార్ధాలో ఖాదీభండారు మేనేజరు దేవదాసు పఖేరుగారికి ఆరునెలలును ఒక ముస్లిముకు ఒక నెలయును జైదుశిక్ష వేయబడెను.

స్వతంత్రభారతనాయకుల స్థాయిసంఘసభ

ఢిల్లీ, మార్చి 16:—

1943 ఏప్రెలు 3, 4 తేదీలలో ఢిల్లీలో సర్ తేజబహదరు సప్రూగారి అధ్యక్షతక్రింద స్వతంత్ర భారతనాయకులస్థాయిసంఘసభ జరుగునని తెలిసినది.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, మార్చి 17:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)	
క్రొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం	
,, ,, ,,	75-0-0 76-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి బెలకెక్కురకం	160-0-0 162-0-0
ఎక్సుపెల్లర్	165 0-0
టెంకాయనూనె 38 పౌనులు గల డబ్బా 1-కి	18-8-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పేర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	210-0-0

చక్కెర

కాన్పూరు	42-1-9 43-11-6

ఇండియాలో విద్యాధికులైన యువజనులందరును యీ దళములలో చేరి టెక్నికలు ట్రెయినింగులు బడయగలుగుట మిక్కిలి లాభకరమే యగును. అపుడీప్రదర్శనము సఫలమగును.

ప్రకటన

నెల్లూరుజిల్లా కందుకూరుగ్రామము పేరు రహంతుమియ్యా సాహెబుగారు కుమార్లు; ఎం. బాషా మొహిద్దీన్ సాహెబు. (2) పేరు అబ్దులు రజాకుసాహెబు ఎల్లగలకు తెలియచేయడము యేమనగా:— మా తాత, తండ్రిగార్లు సంపాదించిన ఆస్తి మా అన్న మహమ్మదు మస్తాన్ సాహెబు దుర్వినియోగము చేస్తూ యున్నట్లు తెలియుచున్నది. పదరు ఆస్తియైన వ్రాయబడిన ముద్దులకి భుక్తమైయున్నది. గనుక మా అన్న చేయు దుర్వినియోగమునకున్ను ఆతనిచేయు క్రయములు మొదలగునవాటికి మేము యెన్నటికి జవాబుదారి కాదనియు, మాకుయేమియు సంబంధము లేదనియు ఆలా మా అన్న చేయు క్రయములు ఆతని వాటామాత్రము బైండు చేయునినియు, క్రయము పొందువారు నష్టపడదరు అనియు తెలియచేయడమైనది.

(1) ఎం. బాషా మొహిద్దీన్.
(2) షేకు అబ్దుల్ రజాక్.

వసంతకుసుమాకరము
రసాయనము ప్రమేహరోగములకుమంచిది
తు 1 కి రూ 80.
ఆర్థరసాయనశాల, ముక్త్యాల

మీ వెంట్రుకలను కాపాడుకొనుట మార్గము

మీ వెంట్రుకలను కాపాడుకొనటం మీ చేతుల్లోనే వుంది...చాలా సులభం. కేశములు పెరగటానికి చాలా తోడ్పడుతుంది. వాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా

కామినియా నూనె (ఉత్పత్తి)

ఆపని చేస్తుంది...మరపురానిది...దాని ఆద్వితీయమైన సువాసన—పేరుకు తగినట్లు పని చేస్తుంది.

1 సీసా రు. 1. 3 సీసాలు రు. 2/13.
వి. పి. ఖర్చులు వేరు.
రు. 0-0-9 స్టాంపులు పంపిన శాంపిలు పంపబడును.
అన్ని చోట్ల దొరకును.
హోల్ సేలంట్లు :
ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,
బొంబాయి, 2.



అభ్రకభస్మాయనం

ఇందు అభ్రకం, బంగారం, వజ్రం, వీర్యం, పిల్లలు, స్త్రీపురుషులు పాడ్పు ఉపయోగించుటకు ... రు 3/-

జోషో కెమికల్సు, కాకినాడ.

గడ్డి అండ్ కో, (రిజిష్టరు) వారి

కుష్ఠు - సుఖ - చర్మ - బొల్లి

బొల్లి, కుష్ఠులు ఏల బాధపడెదరు? 22 సంవత్సరముల అనుభవముగలదులచే. ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్సకనిపెట్టి, వినకు వేలకొలదులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు—

గడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (పో) తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

ఉచితము

ఫ్రెంచి ఆర్టు ఫోటోలు

సొగసైన యువతీయువతుల ఫోటోలు

మరియు పోజులలో ప్రతిరకము అ 5/- పోస్టు బిల్లు పంపిన ఉచిత కాటలాగుతో, శాంపిల్ పంపబడును. 6(2-80)

EAST & WEST TRADING Co.
P. B. No 282 (A. P.) Lahore.

నెరసిన వెంట్రుకలు

రంగులువేసుకోకర్లు మా సుగంధపు తైలం నూనెను వాడండి. నెరసిన మీ తలవెంట్రుకలు నల్లపడి, మళ్లీ 60 సంవత్సరాలవరకు నెరయవు. దృష్టి బాగుపడుతుంది తలనొప్పి పోతుంది. కొన్ని వెంట్రుకలు మాత్రమే నెరిసినవరు 2 లు. ఎక్కువగా నెరుస్తే రు 3-8-0 లు దాదాపు పంతా నెరిసిపోతే రు 5 లు గుణమిచ్చునని హామీతో ధరకు రెట్టింపు వాపసు.

తెల్ల కుష్ఠు, బొల్లి.

ఈ ఔషధాన్ని కొలది దినాలు వాడుచరికే, తెల్లకుష్ఠు, బొల్లి పూర్తిగా నయమాతవి. వందలకొలది వైద్యులకు, కవిరాజులకు, ప్రకటనదారులకు చూపి నిరాశచెందిన బాధితులు, ఈ ఔషధాన్ని వాడి పోగొట్టుకొనండి. 15 రోజులకు సరిపోవుటందు రు 2.

నిగ్రహమాత్రలు

సాయంత్రం ఒక్కమాత్ర వేసుకుంటే చాలు, తీరని ఆనందం కలుగుతుంది. కోల్పోయిన పురుషత్వాన్ని చేకూర్చి, నిగ్రహశక్తిని నిమిషాలమీద కలుగజేస్తుంది. ఒక్కమాటు వాడితే, దాని అద్భుతశక్తిని మళ్లీ మరచిపోలేయి. వెల 16 మాత్రలు రు 1.

సంతాననిరోధం

సంతాన నిరోధానికి యీ మందు నెలకు రెండు లేక మూడురోజులు మాత్రమే వాడవలెను. ఒక్క సంవత్సరానికి రు. 2 లు. అసలు సంతానం కుంగకుండుటకు, వెల రు 2 లు. ఆరోగ్యాన్ని బట్టి.

Vaidyaraj AKHIL KISHORE RAM
No. 74, P. O. Katrisarai (Gaya).

లోటస్

చిరకాలపు గనోరియాను గూడ రూపుమాపుటలో అద్వితీయమైనది

ఇండియాలో అంతటను సుప్రసిద్ధవైద్యులచే వాడబడి, ఔన్యత్యపత్రములు బడసినది. ఆహారనిర్బంధ, లేమియు లేదు. వెల ఒక్క బుడ్డి రు. 5 పోస్టేజి వేరు 5 (2-79)

PADAM CHEMICAL WORKS,
44, Candhi Square, Lahore.

అమృత తుల్యమగు

ఎ. పి. యాకుటి

నవయౌవనం, దేదీప్యమానపటుత్వంచేకూర్చు దివ్యౌషధం. రక్తమును పరిశుభ్రపరచును. ధాతుపుష్టి కలిగించును. క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చును. వివాహితులకు సంతృప్తి, ఆనందము కలుగజేయు శక్తి వర్ధకము.

వెల కిపి. రు. 10/-

మధ్యమంబేల ఫార్మసీ, 184 బైనాలతారు, బొంబాయి.
దొరకుచోటు:—త్రినివాస్ మెడికల్ స్టోర్సు, పార్కురోడ్. రాజమండ్రి:—ఈశ్వరదాస్ అండ్ కో, మెయిన్‌రోడ్డు. పాలకొల్లు:—బాంబే టీడింగు కంపెనీ. కర్నూలు:—కె. యస్. కోటిగి అండు సన్స్



ఆంధ్రదేశ వార్తలు

కర్నూలు

మార్చి 15:—కర్నూలుజిల్లా మెడికల్ ఆఫీసరు డా॥ యస్. జి. హుసేనుగారు నిన్నటిదినం ప్రభుత్వాస్పత్రిలో కర్నూలు జిల్లా కాంపౌండర్ల సంఘమును ప్రారంభించిరి. అటుపిమ్మట యెన్నికలుజరిగి డా॥ యస్. జి. హుసేనుగారిని అధ్యక్షులుగను జనాబు అబ్దుల్ గారిని కార్యదర్శిగను కోశాధిపతిగను ఎన్నుకొనిరి. (స్వ. వి.)

కడప

మార్చి 14:—కడప మహిళా సమాజము సహాయార్థమై యీపురి శ్రీరామవిలాస సభవారు కడపజిల్లా కలెక్టరుగారి అధ్యక్షతక్రింద హరిశ్చంద్ర నాటకమును ఆడగా, 1000 రూపాయలు వసూలైనది. ఈ పురి అడ్వకేటు శ్రీ యస్. యన్. రామస్వామిగారు విశ్వామిత్ర పాత్రమును శ్రీమతి ఋష్యేంద్రమణి చంద్రమతి వేషమును చాలా బాగుగా నటించిరి. మహిళా సమాజము తరపున ఋష్యేంద్రమణికి, శ్రీమతి రామసుబ్బమ్మగారు బంగారు పతకము బహుమానించిరి. (జ. వి.)

విశాఖపట్నం

మార్చి 14:—విశాఖపట్నం హార్బరు అండ్ పోర్టు కార్మిక సంఘము యొక్క సాధారణ సమావేశము మొన్న శ్రీ సైదు విజయకుమార్ గారి అధ్యక్షతను జరిగినది. "ఇటీవల యీ పట్టణమునకు విచ్చేసిన అసిస్టెంటు లేబర్ వెల్ఫేర్ ఆఫీసరుగారికిన్నీ, యీ సంఘ అధ్యక్షునికిన్నీ జరిగిన సంప్రదింపుల వివరములను సభాధ్యక్షులు కార్మికులకు తెలిపి, ఒక చెలరోజులవరకు కార్మికులు సమ్మెచేయకుండ ఆగవలెనని అధ్యక్షులు కోరగా, అంగీకరించిరి. (స్వ. వి.)

అవనిగడ్డ

మార్చి 15:—జిల్లాబోర్డువారి హైస్కూలులో 4, 5 తరగతులు తీసివేయుచున్నరని తెలిసినమీదట యీరోజున శ్రీ హాయిస్కూలు అభివృద్ధిసమితి సమావేశమై 4, 5 క్లాసులను వుంచవలెనని తీర్మానించిరి.

ధరలు - లూటీలు

దివి ఐలెండులోయున్న నాగాయలంక, కోనమూరులో జరుగుచున్న సంతలలో ధరలు యెక్కువగా యున్న కారణముచే మిరపకాయలు, బట్టలు, లూటీలు జరిగినవి. కూలిజనము అల్లాడుచున్నారు. (స్వ. వి.)

నైదరాబాదు

మార్చి 14:—బాలికలకు తమ మాతృభాషయైన ఆంధ్రములో నే చదువుచెప్పెడి బాలికల ఉన్నత పాఠశాలయొక్క వార్షికోత్సవమును శుక్రవారం సాయంత్రం పాఠశాల ఆవరణలో నిజాం ప్రభుత్వ పి. డబ్ల్యు. డి మంత్రియైన రాజా ధర్మకరన్ బహదూరుగారి అధ్యక్షతక్రింద జయప్రదముగా జరిగినది. ఈ సందర్భమున పాఠశాలా విద్యార్థినులచే తయారుచేయబడిన చిత్రములు, కుట్టుపనులు, మట్టిసామానులు మున్నగువాటి ప్రదర్శనముకూడ జరిగెను.

పిమ్మట రాజాధర్మకరన్ బహదూరుగారు దాదాపు నూరుబహుమానుల బాలికలకు పంచిపెట్టిరి. శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారి కృతజ్ఞతాభివందనములతో వార్షికోత్సవము ముగింపబడెను. (స్వ. వి.)

గుంటూరు

మార్చి 15:—రెవెన్యూ డిపార్టుమెంటు వుద్యోగస్థులు నిన్న గుంటూరునందు బలీ చేయబడిన శ్రీ పి. అచ్యుతమీనన్ ఐ. సి. యస్. (కలెక్టర్) గారికి వారి సతీమణి పద్మనీ అచ్యుతమీనన్ గారికి తేనీటి విందొసంగిరి. విందుకు పూర్వము శ్రీ పి. రామకృష్ణయ్యర్ ఐ. సి. యస్. గారు శ్రీయుత పి. అచ్యుత మీనన్ గారి భాయాపటము బహూర్గత మొనర్చిరి.

నిన్న సాయంకాలము చి॥ సౌ॥ ఆండాళమ్మ (సి. హెచ్. నరసింహాచార్లు, ప్రిన్సిపల్ జిల్లా మునసబుగారి కుమార్తె) గారిని శ్రీయుత యం. రామానుజాచార్లుగారికిచ్చి జరిపించిన వివాహసందర్భమున శ్రీయుత సి. హెచ్. గోపాలాచార్లుగారు, అధికారులకు, అనధికారులకు, వకీళ్లకు గొప్ప తేనీటి విందొసంగిరి. వచ్చినవారు వధూవరుల నాశీర్వదించిరి. (స్వ. వి.)

కోడూరు

మార్చి 15:—శ్రీ కామాక్షి, జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీ కోటీశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు 2 నుంచి 8 తేదీవరకు, లక్షపూజలు, హరికథలు, ఉపన్యాసములు మున్నగు విశేషములతో కడుమైభవముగా, భక్తజనరేణువుల సహాయముచే జరిగినవి. రథోత్సవమునాడు అశేష జీదజనమునకు (హరిజనులతో సహా) అన్నదాన మఖండముగా జరిగినది.

శ్రీ గాజులపల్లి హనుమచ్ఛాస్త్రిగారు "దేవాలయ ప్రాశస్త్యము"ను గురించిన్ని, శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు "హిందూమతము-ఆర్యవిజ్ఞానము"ను గురించి న్నిగంటిగోపన్యాసముల గావించిరి. తత్సందర్భమున శ్రీ ఆయత్తు సుబ్రహ్మణ్య శర్మగారు శ్రీ॥ శ్రీ॥ వారి దత్తతండ్రిగారి జ్ఞాపకార్థము నెల్లూరు వేదసంస్కృత కళాశాలకు రు 116-0-0 లున్ను, హిందూమత ప్రచారమునకై శ్రీ పురుషోత్తంగారికి అర్థనూట పదారులున్ను సన్మానము చేసిరి. (జ. వి.)

మార్కాపురంలో సోదా

మార్చి 15:—నిన్నటి ఉదయం స్థానిక పోలీసు సర్కిల్ యస్ స్పెక్టరు శ్రీ కె. మహానందిపట్ యస్ స్పెక్టరు జనాబ్ యస్. హాజీమియ్యా సాహెబుగార్లు ఒక హెడ్ కానిస్టేబుల్‌తో వచ్చి స్థానిక ప్రతికూలిలేఖరి శ్రీ ఓ. వి. రమణయ్యగారి యింటిని సుమారు మూడు గంటలసేపు సోదా చేసిరి. ఆక్షేపణీయమైన వేవీకొరకలేదు. శ్రీ రమణయ్యగారి యింటిని గత ఆక్టోబరు నెలలో నొకవారి పైఅధికారులే సోదాచేసియుండిరి. (స్వ. వి.)

కృష్ణాజిల్లా బోర్డు—వ్యయకర్తనము

ఉపాధ్యాయుల కష్టములు

కృష్ణామండలోపాధ్యాయ సంఘ కార్యదర్శి నందిగామనుండి ఇట్లు వ్రాయుచున్నారు:—

ప్రస్తుతము స్పెషల్ ఆఫీసరుగారి పరిపాలనలో నున్న కృష్ణాజిల్లాబోర్డుయొక్క వార్షికపుటాదాయవ్యయపట్టికలలోని లోపములను సరిపుచ్చుటకై యతిత్రివ్రములగు కొన్ని వ్యయకర్తన సూచనలు గావింపబడినట్లు తెలియుచున్నది. వీనినిబట్టి యీ జిల్లాబోర్డు సెకండరీ విద్యాశాఖలోని తాత్కాలికోద్యోగములును, శాఖలును, అన్ని హైస్కూళ్లలోని 4, 5 తరగతులును కొన్ని మిడిల్ స్కూళ్లును ఎత్తివేయదలచినట్లు తెలియుచున్నది. ఇందువలన నీ క్లిష్టపరిస్థితులలో సుమారు 100 ఉపాధ్యాయ సోదరులు వీరిలో దాదాపు 20 సంవత్సరములకు పైబడిన సర్వీసుగలవారు పైతము తమ యుద్యోగములను గోల్పోవుటకు సిద్ధముగా నున్నారు. వారి వారి యుద్యోగములలో ఖాయపరుపబడి యింత సర్వీసును గడించిన పిదప గూడ వారి యుద్యోగములకు స్థిరత్వములేనిచో నీ కఱవుదినములలో నీ నూర్లరుపాధ్యాయుల కుటుంబముల గతి యేమి కావలయును?

కావున ప్రభుత్వమును, జిల్లాబోర్డు అధికారులును దయార్ద్రహృదయులై యీ విషయమున బునరాలోచనము గావించి వారి యాదాయవ్యయపట్టికను సరిపుచ్చుటకు సాధనాంతరము నన్వేషించి ప్రస్తుతపు వ్యయకర్తన ప్రణాళికను అమలు జరుపకుందురని యాశించెదము.

కర్నూలు జిల్లాబోర్డు ఉద్యోగుల కష్టములు

కర్నూలు, మార్చి 15:—

కర్నూలు జిల్లాబోర్డు ఉద్యోగులు యస్, వి. శేషయ్యగారి నాయకత్వమున జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారగు రావుబహదూరు బి. పి. శేషారెడ్డిగారిని మొన్న శనివారం కలుసుకొని ఆహార వస్తువులయొక్క ధరలు విశేషముగా పెరిగిపోయి నందువల్ల తమకు చాల యిబ్బందులు కలుగుచున్నవని తెలుపుచు కరువు భత్యములు యివ్వవలసినదని కోరిరి. ప్రెసిడెంటుగారు చాలినంత ధనము లేదనియు వారే యేదైనను మార్గము జూపించిన తాను ఆలోచించెదననియు తెలిపిరి.

అటుపిమ్మట జిల్లాబోర్డు ఉద్యోగులందరు మొన్నటిదినం సమావేశమై ఆలోచించి టోలుగేట్ల పరిహారముక్రింద ప్రభుత్వము ఇచ్చు రూ. 13,850 లను మిగతా కావలసిన సొమ్మును రైల్వేసెస్సునుండి తీసుకొన వచ్చునని నూచించిరి. యీ సలహాను ప్రెసిడెంటుగారు ఆలోచించి టోలుగేట్ల పరిహారముక్రింద వచ్చు సొమ్మును రోడ్లు వేయుటకు తప్ప కరువుభత్యము యిచ్చుటకు ఉపయోగించు కొనకూడదనియు, ప్రభుత్వమువారు అనుమతించుచో వారి కోరికను నెరవేర్చుటకు ఆలోచించెదననియు నుడివిరి.

కర్నూలులో బియ్యపు యెద్దడి

కర్నూలు, మార్చి 15:—

ఇచట గూడ 'రేషనింగు' పెట్టబడనందువలన ప్రజలలో డబ్బుగలవారు బజారులో గల బియ్యం చాలవరకు కొని వేసిరి. పేదలకు బియ్యం దొరకక చాల కష్టపడుచున్నారు. ఇంతవరకు రూ॥ యిరవై 2½ పల్లు ఇచ్చెడి బియ్యం మీ నదంతులు తరువాత 2 పల్లు చొప్పున మాత్రమే విక్రయించు చున్నారు. (స్వ. వి.)

తూ. గో. పంచాయతీల సమావేశం

జిల్లాసంఘ స్థాపనకు తీర్మానం

రామచంద్రపురం, మార్చి 15:—

తూర్పుగోదావరిజిల్లా పంచాయతిబోర్డుల అధ్యక్షుల, ఉపాధ్యక్షుల మహాసభ నిన్న పిఠాపురంలో శ్రీ దామెర వీర వెంకట సత్యనారాయణగారి అధ్యక్షతక్రింద జరిగింది. జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ బులుసు బుచ్చి సర్వారాయుడుగారు మహాసభను ప్రారంభించారు. అధ్యక్షులు ఉపన్యసిస్తూ పంచాయితీలకు సంబంధించినవారందరు ఒకసంఘంక్రింద ఏర్పడితేగాని పంచాయితీలను ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడానికి వీలుండదని వ్యక్తపరిచారు. మహాసభవారు తూ. గో. జిల్లా పంచాయతీలసంఘము నేర్పరుచుటకు నిర్ణయించిరి.

ఆవిషయమై కార్యకలాపము జరిగించుటకు శ్రీ దామెర వీరవెంకట సత్యనారాయణగారికి అధికారమిచ్చిరి. జిల్లా పంచాయితీ ఆఫీసరు చర్యల నాక్షేపించుచు మరియొక తీర్మానము గూడ గావింపబడెను.

(స్వ. వి.)

అనంతపురంజిల్లా ఉపాధ్యాయ సమావేశం

ధర్మవరం, మార్చి 14:—

టీచర్స్‌గిల్డు సమావేశము నిన్న మదనపల్లె కాలేజీ ప్రొఫెసర్ శ్రీ ఇ. ఎన్. సుబ్రహ్మణ్యముగారి యధ్యక్షతక్రింద జరిగినది. అనంతపురముజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కృష్ణస్వామిగారు సమావేశప్రారంభోత్సవము జరిపిరి.

పిమ్మట 1933 సంవత్సరము తర్వాత పనులలో జేరిన యుపాధ్యాయులకు మెడికల్ లీవు పూర్తిజీతముపై నీయవలెననియు, పండితులకు బిరుదుకలవారి కిందటికిని సమానవేతనము లీయవలెననియు, ఏకగ్రీవముగా తీర్మానింపబడెను. నూతన సంవత్సర కార్యనిర్వాహక వర్గ మేర్పాటుచేయబడిన తర్వాత శ్రీ విరామాచార్యులుగారు (తాడిపత్రి) సెకండరీ పాఠశాలలో తెలుగును గూర్చి యుపన్యసించిరి. టీచర్స్‌గిల్డు కార్యదర్శి శ్రీ రంగనాథన్, రామనాథను (అనంతపురము) గారును యుద్ధానంతర విద్యావిధానమును గూర్చి నర్పించిరి. (స్వ. వి.)

రేపల్లె తాలూకా ఆయుర్వేద వైద్యసంఘం

రేపల్లె, మార్చి 14:—

పై సంఘముయొక్క సామాన్య సంఘ సమావేశము నిన్న ఇచ్చట శ్రీ యస్. కాశీ విశ్వనాథంగారి అధ్యక్షతను సమావేశమై వైద్యగ్రంథాలయమును, ఔషధనిలయమును స్థాపించుట, వైద్యపండితులచే ఉపన్యాసములు ఇప్పించుటకు నిశ్చయించిరి. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ॥ దంటు సుబ్బావధానిగారు

ఆవనాని, మార్చి 15:—

స్థానిక మునిసిపల్ హైస్కూలునందు శ్రీ తోగర్చేటి భాస్కరశాస్త్రిగారి అగ్రాసనాధిపత్యమున నిన్న జరిగిన సభవారు శ్రీ॥ శ్రీ॥ వైద్యరాజ-పండితరాజ-దంటు - సుబ్బావధానులగారి అకాల మరణమునకు చింతిలుచు వారి కుటుంబమునకు సానుభూతిని వెల్లడించిరి. (స్వ. వి.)

పెద్దాపురం పురపాలక సంఘం

పెద్దాపురం, మార్చి 16:—

శ్రీ యస్. వీరభద్రంగారు పెద్దాపురం పురపాలక సంఘపు ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి.

మహాదేవుగారి అస్థికలను గంగలో కలుపుట

హరిద్వారము, మార్చి 16:—

మహాత్ముని కార్యదర్శి స్వర్గీయ మహాదేవ దేశాయిగారి కుమారుడు నారాయణ దేశాయిగారిని మహాదేవు దేశాయిగారి సోదరుడు పరమానంద దేశాయిగారిని వెంట బెట్టుకొని స్వామి ఆనందుగారు నిన్న వుదయమున హరిద్వారము వచ్చిరి. నిన్న వుదయమున 9½ గంటలకు హరిద్వారములో బ్రహ్మకుండ హరకపిరిలో నారాయణ దేశాయిగారు తనతండ్రి అస్థికలను గంగలోకలిపిరి. హరిద్వారములోని వైదిక పురోహితులు సమంత్రకముగా యీవిధిని పూర్తి చేయించిరి.

భారతదేశరక్షణనుగురించి ఆందోళనపడనక్కరలేదు

లండను, మార్చి 16:

బర్మాలో జపానుసేనలు ప్రారంభించిన తిరుగుబాటును గురించి, 'పైస్సు' పత్రిక సంపాదకీయమున చర్చించుచు, "ఈ తిరుగుబాటు ఫలితము లెట్లున్నను, భారతదేశరక్షణమునకు తీవ్రమగు ఆందోళనజెందవలసిన రోజులు గడచిపోయిన వని తలంచుట తప్పగును" అని వ్రాసెను.

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

మెకన్సికి మేనేజరు, మద్రాసు. "నేను యీ కంపెనీ వైద్యశాలకు వెళ్లి వీరికి లభించిన వేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని" హకీమ్ ఎం. ఏ. రజిక్, కరాచి. "అనేక వ్యాధిగ్రస్థులం ఈ మందును ఉపయోగించుటచే గుణముగలిగినది" వైద్యపండిత ఎ. డి. శర్మ ప్యాట్ షరిఫ్. "దీనికి సరియైనమందు లోకములో లేకలేదు." "హకీమ్ ఎ.ఎచ్. కాన్ జమాగిరాబాద్" ఆశ్చర్యము గలిగించు గుణము ఈమందులో యున్నది.

నేను నేటివ్ డాక్టరునుగాను, ఆంగ్లేయవైద్యుడనుగాను, చెడునడతలచే రాత్రులయందు యింద్రియ స్కలనమై తుదకు పుంస్త్వముకూడ పోగొట్టుకొనుస్థితికి వచ్చితిని. రహస్యముగ వేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందియు గుణములేకపోయెను. అదృష్టవశాత్తుగ పెషావరులో ఒక మహాత్ముని దర్శించు భాగ్యము నాకు గలిగినది. నేను అతనికి నా దేహస్థితి పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, సేవించుటకు ఒక మందును, పైపూతకు ఒక మందును తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను అట్లేచేసి ఉపయోగించుటకు మొదలుపెట్టితిని.

7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగింది. కొన్ని మోతాదులను సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొనుశక్తి గలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. జనుల మేలుకొరకు నే నీప్రకటన చేస్తాను. పుంస్త్వమును గోలుపోయి, వేలకొలదిరూపాయలు ఖర్చుచేసి, గుణము పొందనివారి ఔషధమును సేవించిన తప్పక గుణము గలుగును. దీనిధర చాల తక్కువ. విదేశీయ ఆర్డరులతో అడ్వాన్సు పంపవలెను.

గ్యారంటీ:

ఈమందుచే మీకు గుణము గలుగనిచో మందు ధరను మీకు వాపసు చేసెదను. వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసు చేసెదరు.

ముఖ్య గమనింపు:

నరముల బలహీనత, నపుంసకత్వము, మొదలగు వ్యాధులకే ఉపయోగింప దగినది. మేహవ్యాధులకు ఉపయోగింపవచ్చును. మంచి రక్తమును అభివృద్ధిపరచును.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/-
పైపూతకు ఉపయోగించు తైలము రు. 3/8/-

వివరములకు, Manager,

DARUL-SHAFA GOLIAN (REGD.) A. P. M. BATALA, PUNJAB.

దరుల్ - షాఫా గొలియన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

గుణములేనిచో డబ్బు వాపసు

తెలుపు, నిశ్శబ్ద, మూత్రముచురుకు, మంట, నొప్పులుపనుట, సుఖము, మలబద్ధము, బల హీనము, దస్సు, ఎంత ఎక్కువగావ్రాండి నను 3 దినములలో గుణపరచును, జాబులు ఇచ్చుట సులభోపాయము. ప్రసిద్ధ సైన వెండి పళ్లెం-24 పూలకు రు. 6 తిరుపట్టు, మూత్రం చురుకుచే గలుగు దాహము వెంటనే నయమగును. బంగారు సంజీవినీ రు. 6.

K. S. Pathi Vaidyasalai, Palani (S. I.)

మలేరిడాల్

అవును — జంబు వారి మలేరిడాల్ జ్వరాలకు దివ్యంగా పనిచేస్తుంది.

జంబు అండ్ కో.,
మద్రాసు, మాన్యుఫాక్చరర్లు.

లివ్‌రైట్సు అండ్ కో.,
తణుకు, ఆంధ్రదేశమునకు ఏజంట్లు.

FREE

EARN Rs. 10/- PER DAY. You can easily earn Rs. ten per day without any investment in your spare time. No labour. No secrecy. Thousands have been benefitted. Ask for samples. Full particulars sent FREE.

LONDON C. COMPANY,
P.B. No. 165, (A.P.M.) LAHORE.

ఉత్కళమంత్రివర్గ పక్షము సంయుక్త జాతీయపక్షము

వీరకిశోరబెహరాగారి రాజీనామా

కటకు, మార్చి 16:—

ఉత్కళములో అసెంబ్లీలో నిన్ను జాతుల ప్రతినిధిగా నున్న వీరకిశోరబెహరాగారు అసెంబ్లీలో మంత్రివర్గపక్షములోను సంయుక్త జాతీయపక్షములోను కూడా చేరియున్నారు. ఈ రెండు పక్షములతోను సంబంధమును వదలుకొనుచు వీరు ప్రధాన మంత్రియైన పట్టాకి మిడి మహారాజాగారి కిటుల నొక లేఖను వ్రాసిరి.

"ఇపుడు ఉత్కళములో నున్న మంత్రివర్గము మిశ్రమమంత్రివర్గము అనబడుచున్నదేగాని యిదినిజముగా మిశ్రమమంత్రివర్గము కాదు. మిక్కిలి అనుచితమైన పద్ధతి ప్రకారమే యిది యేర్పరుపబడెను. కాలక్రమమున దీనిలోని లోపములన్నియును తొలగనవనియును అందరును దీనిలో చేర్చుకొనబడుదురనియును నేనిప్పటివరకును ఆశించుచునేయుంటిని. ఈ మంత్రివర్గము 17 నెలల నుంచి పనిచేయుచున్నది. ఇప్పటివరకును ముఖ్యమైన మార్పేదియును కలుగలేదు. నే నంతగ కోరుచున్నను, ప్రజల కెట్టి లాభము కలిగించజాలకపోతిని. నిన్ను జాతుల విషయములో మంత్రులు చూపుచున్న సవతితల్లి ప్రేమవలన నా మనసులో అధికమైన సంతాపము కలిగినది. నేను చేసిన విజ్ఞప్తులన్నిటిని వీరు తిరస్కరించినందున నేను యీ రెండుపక్షములతోను సంబంధమును వదలుకొనుచున్నాను."

సురాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,

313, ఎస్‌ప్లనేడ్, మద్రాసు.

ఎప్పుడూ రోషాన్

సబ్బులనే వాడండి.

రోజ్ది
రోస్సో
అమర్
సజ్జి
కార్బాలిక్ 20%, 30%

మీరు సంతృప్తి జెందుదురు.

సోల్ ఏజెంటు:— ఆర్. ఎన్. రాజన్,
43, బందరువీధి, మద్రాసు.

కిరసనాయిలు పొదుపు



లాంతరు

ఇండియాలో హరికెన్ లాంతర్లు 5 కోట్లకు మించివున్నవని అంచనా వేయబడినది. ఈ లాంతర్లు ఉపయోగించే వారందరూ—యీ క్రిందవుదహరించిన అతి సూక్ష్మనియమాలను అనుసరిస్తే—చిలుపయైన కిరసనాయిలును యెంతో పొదుపు చేయవచ్చును.

(ఎ) గాజు చిమ్నిని ప్రతిరోజూ పరిశుభ్రముగా దుడుస్తూవుండండి. మసిబట్టిన చిమ్నీ, అంటి సాధారణంగా రావలసిన దానికన్నా పెద్దకొడి కావలసి వస్తుంది.

(బి) సరిసమానంగా చెరిగేటందుకుగాను వత్తిని తరచుగ త్రిప్పుతూవుండండి.

(సి) వత్తిని కాలదానికి యెంత తక్కువగా అట్టేపెట్టడానికి వీలో అంత తక్కువగానే వుంచండి. సామాన్యమైన అవసరాలకు అంగుళంలో ఎనిమిదవ వంతు వత్తి చాలును.

(డి) లాంతరులో కిరసనాయిలుండే డబ్బీ భాగానికి ఎప్పుడూ మూత గట్టిగావుండేలా చూడండి లేకుంటే కిరసనాయిలు యెక్కువగా ఆవిరి కాకుండి.

చమురు పోసేటప్పుడు బయట పడకుండా చూడండి వీటన్నింటినీ మించి

నిజంగా మీరు దీపం అవసరమైతేనే తప్ప లాంతరు వెలిగించకండి

బర్మా - షెల్

B56K 48 TG

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.